తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## పంట పొలాలపై ఏనుగులు బీభత్సం

కల్లూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త:
పులిచెర్ల మండలం దేవళంపేట పంచాయతీ మర్రికుంట వారి పల్లెకు చెందిన రైతు శోలింగరం వెంకటాచలం పొలంలో ఏనుగులు విభసం సృష్టించాయి. పొలంలో మామిడి, కొబ్బరి, జాక్ ఫ్రూట్స్, బాదం తదితర చెట్లను ధ్వంసం చేశాయి. ఎంతో వ్యయ ప్రయాసలతో చెట్ల పెంపకం చేపట్టారు. ఈ సమయంలో ఏనుగులు చెట్లను ధ్వంసం చేయడంతో తీవ్రంగా నష్టం జరగడంతో రైతు తీవ్ర ఆవేదనకు గురవుతున్నాడు. ప్రభుత్వం స్పందించి వెంటనే నష్టపరిహారం చెల్లించి ఏనుగుల నుంచి పంటలను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని రైతు కోరుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో చండీ యాగం

సూళ్లూరుపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త
సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరి దేవస్థానంలో పౌర్ణమి సందర్భంగా చండీ యాగాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా గోమాతకు పూజలు చేసిన అనంతరం దేవస్థానం ప్రాంగణంలోని యాగ మండపంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రారంభమైన యాగం



# చిరు ఉద్యోగులు ఆదాయానికి మించి కోట్లల్లో ఆస్తులు !

## టిటిడి,పోలీసు,రెవెన్యూశాఖల్లో తిమింగలాలపై ఏసిబి నోయాక్షన్ !?



ప్రభాతవార్త-తిరుపతి:
చేసేది చిన్నపాటి ఉద్యోగమైనా...వేలాదిరూపాయలు వేతనమైనా... కోట్లల్లో ఆస్తులు కలిగివున్నారనే ఫిర్యాదులు, ఆరోపణలపై ఏసిబి యాక్షన్ కొరవడిందనే విమర్శలు తిరుపతి జిల్లాలో గుప్పుమంటోంది. ప్రధానంగా టిటిడి,పోలీసు, రెవెన్యూశాఖల్లో అటెండర్, జూనియర్ అసిస్టెంట్ స్థాయి ఉద్యోగులు కోట్లాది రూపాయలు ఆస్తులు సంపాదించారనే ఆరోపణలు ఇప్పుడు ఆయా శాఖల్లోనే వినిపిస్తున్నాయి. ప్రధానంగా ఆదాయం వచ్చే శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై అవినీతి ఆరోపణలు ఉన్నాయా అనే విషయంకాకుండా ఆదాయానికి మించి ఆస్తులు కలిగి వున్నారనే విషయంపై ఏసిబి దృష్టి పెట్టాలని పలువురు ఉద్యోగులు బహిరంగంగానే చెబుతున్న మాటలు. అయితే ఏసిబి అధికారులు మాత్రం ప్రభుత్వశాఖల్లో పనిచేస్తూ ఉచి తంగా చేయాల్సి న పనులకు లంచం అడిగే ఉద్యోగులు, అధికారుల సమాచారం ఇస్తే పట్టుకుంటామని, ఆదాయానికి మించి ఆస్తులు కలిగివున్నారనే ఆరోపణల కేసుల్లో ఆధారాలు కూడా ఇస్తే తప్ప చేసేదేమి లేదనే వాదన వినిపిస్తున్నారు. తిరుపతి జిల్లాలో ఏసిబి దాడులు దాదాపు ఏడాది కాలంగా స్తబ్ధుగా ఉందనేది తెలుస్తోంది. టిటిడిలో వందమందికిపైగా క్రిందిస్థాయి ఉద్యోగులు ఆదాయానికి మించి ఆస్తులు కలిగివున్నారనేది హాట్‌టాఫిక్‌గా మారిన విషయం . పదేళ్ళక్రిందట టిటిడిలో అక్రమార్కులపై ఏసిబి కొరఢా ఝుళిపించింది. కొందరు చిరు ఉద్యోగులను ఆదాయానికి మించి ఆస్తులు కలిగివున్నారని పట్టుకుంది. ఇలాంటి వారే ఇంకా ఉన్నారనేది ఇప్పుడు ఉప్పందుతున్న సమాచారం. మరీ ఏసిబి అధికారులు టిటిడిలో అక్రమార్కులను పట్టుకోవడంపై ఎందుకు వెనుకంజవేస్తున్నారనేది ఆ దేవునికే ఎరుక. గతంలోనే టిటిడిలో ఓ ఉన్నతాధికారి కొంతమంది ఉద్యోగుల విషయంపై నేరుగా ఏసిబి అధికారులకు సమాచారం అందించిన సందర్భం ఉంది. మరీ ఇప్పుడు ఏసిబికి ఫిర్యాదులు అందుతున్నా టిటిడిపై దాడి చేయడానికి సంశయం వెనుక ఆంతర్యమేమిటోనని విమర్శలు లేకపోలేదు. ఇక ప్రభుత్వానికి ప్రధాన ఆదాయం చేకూర్చే రెవెన్యూ,పోలీస్ శాఖల్లోనూ కొంతమంది అధికారులు తమతమ బినామీల పేర్లతో ఆస్తులు కూడగట్టి పబ్బం గడుపుకుంటున్నారనేది కూడా ఏసిబికి అందిన చిట్టా. ఈ రెండు శాఖల్లో తిరుపతి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు చిన్న చిన్న పనులకు,బిల్లులు మంజూరుకు కూడా డబ్బులు అడుగుతున్నారనేది జనంలో వాదనలు. ఆర్ఐ స్థాయి అధికారులు,ఆపై అధికారులు, ఎస్ఐ,సిఐ స్థాయి ఆపై అధికారులు లంచం అడిగినా, ఆదాయానికి మించి ఆస్తులు కలిగివున్నా ప్రజలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని ఏసిబి వాదన. ఇటీవల రాష్ట్రంలో ఓ గిరిజనసంక్షేమశాఖలో అధికారి పదవీవిరమణకు దగ్గర రోజుల్లో లంచం తీసుకుంటూ ఏసిబికి పట్టుబడటంతో ఇప్పుడు తిరుపతి జిల్లాలో టిటిడి,రెవెన్యూ,పోలీసుశాఖల్లో కీలక స్థానాల్లో ఉన్న ఉద్యోగులు, అధికారుల ఆస్తులపై ఆరాతీస్తే ఆ ఆస్తులు ఎలా సంపాదించారనేదానిపై దృష్టి పెట్టడం పెద్దకష్టం కాదనేది కొందరు ఉద్యోగుల్లోనే గుసగుసలు.

# వైభవంగా శ్రావణపౌర్ణమి గరుడసేవ





తిరుమల,ఆగస్ట్ 8ప్రభాతవార్తప్రతినిధి: వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజురాత్రి జరిగే గరుడవాహన సేవ తరహాలోనే శనివారం రాత్రి తిరుమలలో మాదిరి శ్రావణమాస పౌర్ణమి గరుడసేవ జరిగింది. ఎంతో పవిత్రమైన విశిష్టమైన శనివారం రోజే రాత్రి 7గంటలకు మారిది గరుడసేవ నిర్వహించడంతో భక్తులు గోవిందా గోవింద అంటూ తన్మయత్వం చెందారు. వరుణదేవుడు పలకరించగా జోరువానలోనే చల్లనిగాలులు వీస్తుండగా గరుడసేవ జరిగింది. ఈ గరుడ వాహనసేవలో అదనపు ఇఓ వెంకయ్యచౌదరి బోర్డు సభ్యుడు తుడ చైర్మన్ దివాకర్‌రెడ్డి, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రథోత్సవం... పోటెత్తిన జనం

పుత్తూరు రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త:
పుత్తూరు పట్టణంలోని శ్రీద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుల ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శనివారం స్వామి, అమ్మవారు రథంపై నుంచి ప్రజలకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ సమీపంలో శ్రీకృష్ణ రాయభారం,యుద్ధ ఘట్టం ప్రదర్శనలు తిరుణాళ్ళకు హాజరైన భక్తులను ఆకట్టుకున్నాయి. నేసనూరు మేదర సంఘం వారు ఉభయదారులుగా వ్యవహరించారు. ద్రౌపదీ దేవి రథోత్స వం పుత్తూరు మండలం పరమేశ్వరమంగళంకు చెందిన గోగినేని జనార్ధన్ నాయుడు, సుమలత కుటుంబ సభ్యులు ఉభయం నిర్వహించారు. పుత్తూరు, పరిసర ప్రాంత కమ్మవారి అభ్యుదయ సంఘం ఆధ్వ ర్యంలో జరిగింది. మహా రథోత్స వాన్ని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం రథం ఊరేగింపు ప్రారంభమైంది. రత్నం వక్కపొడి యజమాని భాస్కర్ రథోత్స వానికి ముందు శ్రీకృష్ణ రథాన్ని ఊరేగించారు. ఆనంగి రవిబాబు కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఘటోత్కచ వాహనాన్ని రథం ముందు ఊరేగింపుగా తీసుకెళ్లారు. తిరుపతి, పుత్తూరు, వడమాలపేట, నగరి, కార్వేటినగరం, నారాయణవనం, నింద్ర, విజయపురం, వెదురు కుప్పం నుంచి అధికసంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. అవాంచనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ రవికుమార్ ఆధ్వర్యంలో సీఐ కె.ఆర్.శేఖర్‌రెడ్డి, ఎస్ఐ ఓబయ్య తమ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో



రథం ముందు ఘటోత్కచ, అర్జునుడు వేషధారణలో....

ఆలయ కోవిల్ కారులు భక్తులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

### ఆకట్టుకున్న వేషధారణలు

పుత్తూరు పట్టణంలోని కమ్మసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రథోత్స వం కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు వేసిన శ్రీకృష్ణుడు, ధర్మరాజు, అర్జునుడు, ద్రౌపదీ, భీముడు, నకుల, సహదేవుడు, దుర్యోధనుడు వేషధారణలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు అలరించారు. ప్రత్యేక వాహనంలో రథం ముందు సాగారు. కాగా ఆదివారం ఉదయం ఆలయంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, గెరిగె ఊరేగింపు అనంతరం కల్పవృక్ష వాహనంపై ఊరేగింపు, సాయంత్రం అగ్నిగుండ ప్రవేశం, రాత్రి సూర్యప్రభలో స్వామివారు, అమ్మవారు ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని ఆలయ కోవిల్ సాల్వాకం కిష్టప్ప మొదలి తెలిపారు.



పుత్తూరులో ఊరేగుతున్న రథం

## చైర్మన్ రేస్‌లో ఆ ముగ్గురు...

సత్యవేడు, ఆగస్టు 9 ప్రభాతవార్త:
సత్యవేడు నియోజకవర్గంలో ఓ సంవత్స రం క్రితం జరిగిన శాసన సభ్యులు సంఘటనల వల ఇప్పటి వరకు నామినేటెడ్ పదవులను అధిష్టానం మౌన ప్రదక్షిణలోకి వెళ్లిపోయింది. అధిష్టానం రెండు దఫాలు నామినేటర్ పదవులు పై నోరు మెదిపిన సత్యవేడు నియోజకవర్గంలో మౌనం పాటించడం చర్చనీయాంశంగా ఉంది. సత్యవేడు నియోజకవర్గం పార్టీప్రోగ్రాం కో-ఆర్డినేటర్‌గా శంకర్‌రెడ్డి రాకతో నామినేటెడ్ పదవులకు నోటిఫికేషన్ రావడంతో ప్రముఖ శివాలయం సురుటుపల్లి ఆలయ చైర్మన్ పదవికి ముగ్గురు తీవ్రంగా పోటీ పడుతున్నట్లు సమాచారం. ఇందులో ముఖ్యంగా కేవీబీ పురం మండలానికి చెందిన రామాంజులనాయుడు, పిచ్చాటూరుకు చెందిన పద్మనాభరాజు, సత్యవేడు మండలానికి చెందిన కృష్ణయ్య యాదవ్(కిష్టయ్య) తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. దాంతో పాటు ట్రస్టు బోర్డు సభ్యులకు కూడా తీవ్రంగా పోటీ ఉంది. ఈ సభ్యుల నియామకం కూడాపార్టీ అధిష్టానానికి ఓ పెద్ద పరీక్షగా ఉంటుందని పలువురు వాపోతున్నారు. పార్టీ కొరకు తీవ్రంగా కష్టపడ్డ వారికే పదవులు అని, తాజాగా జెండాలు మార్పులు చేసిన వారికి, ఇతర కోణాల్లో పదవులు ఆశించే వారికి భంగపాటు తప్పదని ఇప్పటికే సత్యవేడు టీడీపీలో జోరుగా చర్చ సాగుతోంది. చూద్దాం మరి ఎవరికి చైర్మన్ పదవి...సభ్యుల పదవి అందుతుందో వేచి చూడాల్సి ఉంది.



## పార్టీలు వేరైనా మనం ఒకప్రాంతమే!

### తిరుమలలో సిపిఐ నారాయణ, మాజీమంత్రి రోజా ఆప్యాయ పలకరింపు

తిరుమల, ఆగస్ట్9 ప్రభాతవార్తప్రతినిధి:
శనివారం ఉదయం తిరుమలలో అరుదైన సంఘటన చోటుచేసుకుంది. సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, వైసిపి మాజీమంత్రి ఆర్‌కెరోజా ఇరువురు ఆలయం ముందు ఆప్యాయంగా పలకరించుకొన్న సన్నివేశం చూసేవారికి ఆశ్చర్యం కలిగిం చింది. శనివారం ఉదయం ఆయన మిత్రుడు గోవింద్ కుమార్తె వివాహానికి నారాయణ వచ్చారు. ఆలయం ముందు నూతన దంపతులతో ఉండగా అదే సమయంలో ఆలయంనుండి వె లుపలకు వచ్చిన మాజీమంత్రి రోజాకు ఎదురుపడి ఆమెతో ఆప్యాయంగా పలకరించారు. ఇద్దరూ కొంతసేపు ముచ్చటించుకున్నారు. పార్టీలు వేరైనా ఇద్దరూ ఒకే నియోజకవర్గంవాళ్ళమంటూ చలోక్తులు వేసుకున్నారు.

## కాణిపాకంలో ఘనంగా శ్రావణి పౌర్ణమి పూజలు



కాణిపాకం, ఆగస్టు 9 ప్రభాతవార్త:
శ్రావణిపౌర్ణమి సందర్భంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. పవిత్ర శ్రావణిపౌర్ణమి సందర్భంగా ప్రధాన ఆలయంలో సిద్ధిబుద్ధి సమేత గణనాధుని ఉత్స వమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈమేరకు ఆలయ అలంకార మండపం లోని కళ్యాణ వేదిక వద్ద స్వామి, అమ్మవార్ల ఉత్స వమూర్తులు వుంచి వేదపం డితుల మంత్రోచ్చారణ నడుమ అర్చకులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు.అలాగే స్వామివారి అమ్మవార్లకు కళ్యాణోత్స వంను ఘనంగా నిర్వహించారు. అనంతరం మంగళవాయిద్యాల నడుమ ప్రాకారోత్స వంను నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకంకు చెందిన రేపాకుల కోదండరామశెట్టి అండ్ బ్రదర్స్ ఉభయదారులుగా వ్యవహరించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులు

## కన్నుల పండువగా రథోత్సవం

శ్రీకాళహస్తిరూరల్,ఆగస్టు 9 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో వెలసిన నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రథోత్స వం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి అమ్మవార్లను ఆలయంలో చక్కగా అలంకరించారు. రథాన్ని పువ్వులతో ముస్తాబు చేసారు. భక్తులు ఉత్సా హంగా రథోత్స వంలో పాల్గొన్నారు. ఉత్స వంతో పాటు ఆలయార్చకులు జనార్ధన్‌శర్మ, గిరిధర్ శర్మలతో పాటు జంగాల పల్లి రాము, నీలకంఠారెడ్డి,రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షంతో పొంగుతున్న వాగులు, వంకలు



వి.కోట, ఆగస్టు 9 ప్రభాతవార్త
వి.కోట మండలంలో శనివారం భారీ వర్షం కురిసింది. దీంతో చిన్నపాటి వాగులు, వంకలు నీటి తో పొంగు తున్నాయి. పలుచోట్ల పంటపొలాలు నీటమునిగాయి. ఎడకురికి - కొమ్మర మడుగు మీదుగా వెళ్లే వంక నీటితో ప్రవహి స్తోంది. ఇదే గ్రామానికి చెందిన లక్ష్మయ్య ఎకరా విస్తీర్ణంలో కాకర పంట సాగు చేయగా భారీ వర్షానికి నేలరాలింది. పంటకోత దశలో ఉండగా దాదాపు రెండు లక్షల నష్టం కలిగినట్లు రైతు వాపో యాడు. అలాగే పలుచోట్ల వరి, రాగి, ఉద్యానవన పంటలకు నష్టం కలిగింది. తోటకనమ వద్ద విద్యుత్ స్థంభం వాలిపోయింది. దీంతో తీగలు తెగగా విద్యుత్ సరఫరా ఆపేయడంతో ప్రమాదం తప్పించింది. వర్షం కోసం ఎదురుచూసిన రైతులకు శనివారం నాటి వర్షంతో కొంత నష్టం కలిగినా వాగులు, వంకలకు నీరు చేరడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తెగుళ్ళతో సతమతం: వర్షాలతో అతలాకుతలం

**శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యవసాయ దివ్యక్షేత్రంగా విరాజిల్లుతుంది.అయితే ఈ నియోజకవర్గంలో వ్యవసాయం ఎత్తుభారంగా మారింది. గతంలో ముందస్తు ఖరీఫ్‌లో వేరుశెనగను వాణిజ్యంపంటగా విస్తారంగా పండించే వారు. మరి కొంత కాలం చెరకును పండించారు.నేడు రైతులు విస్తారంగా వరి పండిస్తున్నారు. ఓ వైపు ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, వ్యవసాయాధికారులు 1010 రకం వరి పండించవద్దంటూ హెచ్చరిస్తున్నా సాధారణ సాగు కన్నా అధికంగా రైతులు పండిస్తున్నారు. వాటిని కాపాడుకొనుటకు తెగుళ్ళ బాధతో తల్లడిల్లుతున్నారు. వ్యవసాయాధికారులేమో తెగుళ్ళు సమస్యే కాదంటున్నారు.**

తొట్టంబేడు,ఆగస్టు 9 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి,ఏర్పేడు, తొట్టంబేడు మండలాల్లో ఏటా రెండు పంటలను పండిస్తున్నారు. ముందస్తు ఖరీఫ్, రబీ సీజన్లో వరి పంటను విస్తారంగా పండిస్తారు.ఈ నేపథ్యంలో వరి పంటకు రక రకాల తెగుళ్ళు ఆశిస్తున్నట్లు ఎరువులు కొనలేక రైతులు అవస్తలు పడుతున్నారు. నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలంలో ఓ వైపు స్వర్ణముఖి ద్వారా మరో వైపు తెలుగుగంగ కాలువ ద్వారా వ్యవసాయం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, వ్యవసాయాధికారులు 1010 రకం వరి పంటను పండించవద్దని బహిరంగంగా ప్రకటిస్తున్నా రైతులు అదే రకం విస్తారంగా వేసారు. ఈ పంటకు తెగుళ్ళ ప్రభావం ఉండదని వ్యవసాయాధికారులు చెబుతున్నారు.కానీ రైతులు వేసిన పంటకు తెగుళ్ళను నివారించుటకు నాలుగైదు సార్లు మందు కొట్టాల్సి వస్తుందని వాపోతున్నారు. అసలే యూరియా కొరతతో తల్లడిల్లి పంటలను పండిస్తుండగా కొత దశకు వచ్చే సమయంలో తెగుళ్ళు రైతుల వెన్ను విరిస్తున్నాయి.



తెగుళ్ళు ఆశించిన వరి పంట, వర్షాలతో నేలకొరిగిన వరి పంట

### కాండం తొలుచు పురుగుతో తిప్పలు:

శ్రీకాళహస్తినియోజకవర్గంలోని పలు మండలాల్లో వరి పైరుకు 'కాండం తొలుచు పురుగుతో' రైతులు తల్లడిల్లుతున్నారు.దీనిని తొలగించుకొనుటకు రైతులు తిప్పలు పడుతున్నారు. దుకాణం దారులు చెప్పె ప్రతి మందును మూడు నాలుగుసార్లు వేల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. అయితేవ్యవసాయాధికారులేమో అక్కడక్కడా ఆశించిందని చెబుతున్నారు. శ్రీకాళహస్తి వ్యవసాయ సబ్‌డివిజన్‌లో వరి సాధారణ సాగు 10,320హెక్టార్లు కాగా ఈ ఏడాది సాధారణం కన్నా అధికంగా 11,266 హెక్టార్లలో పంటలు వేసిన నట్లు వ్యవసాయాధికారి రమేష్‌రెడ్డి వివరించారు. కాగా 1010 రకం అధికంగా పంటలు వేసినట్లు ఆయన వివరించారు.

### తెగుళ్ళను తట్టుకుంటుంది: దిగుబడి అధికంగా వస్తుందని . . .

**తెగుళ్ళు ప్రమాదం కాదంటున్న అధికారులు అంచనాలకు మించి 1010 రకం వరి పంట**

శ్రీకాళహస్తి రైతులు ఈ ఏడాది అత్యధికంగా 1010 రకం వరి వంగడాన్ని వేసారు.కారణం ఈ రకం వరికి తెగుళ్ళు ఆశించినా తట్టుకుంటుందని రైతులు చెబుతున్నారు. తెగుళ్ళు ఆశించినా పంట నాశనం కాదని మందులు వాడితే సరిపోతుందని చెబుతున్నారు. ఎలాంటి వాతావరణం అయినా తట్టుకుంటుందని చెబుతున్నారు.అంతేకాకుండా దిగుబడి సాధారణ రకాల కన్నా అధికంగా వస్తుందని ఒరైతులు వివరించారు. ఎకరాకు సాధారణ రకాలు 30నుంచి 35 బస్తాలుండగా 1010లు 45 నుంచి 50 బస్తాల వరకు దిగుబడి వస్తుందని ఒరైతులు వివరించారు. ధర కూడా ప్రస్తుతం రూ.1400లు ఉందని వివరించారు.అ యితే ఓ వైపు తెగుళ్ళు దడ పుట్టిస్తుండగా మరో వైపు వర్షాలతో చేతికొచ్చిన పంట నేల వాలుతుందని దాని వల్ల గింజలు రాలిపోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు.

## ప్రమాదకరంగా పాలసముద్రంలో రహదారులు

పాలసముద్రం,
ఆగస్టు 9 ప్రభాతవార్త:
పాలసముద్రం మండలంలోని హంసపురం నుండి శ్రీ కావేరిరాజపురం వరకు సుమారు 15 ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయి . ఇందులో ఓ ఆకారం ఉండే అతి ప్రమాదకరమైన మలుపులు కూడా ఉన్నాయి . ప్రస్తుతం వాటికి ఎలాంటి సూచిక బోర్డు లేదు. పాలసముద్రం మండలం మరియు చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో జీవనోపాధి కోసం అనేక కుటుంబాలు బెంగళూరు లో నివాసముంటున్నారు .నిత్యం ఏదో ఒక పనిపై తమ సొంత గ్రామానికి వస్తూపోతూ ఉంటారు. ఈ కారణంగా ప్రతిరోజు బలిజకండ్రిగ నుండి చిత్తూరు మరియు బెంగుళూరు కి అధిక సంఖ్యలో బస్సు లు, కార్లు వస్తూ పోతూ ఉంటాయి. మలుపుల్లో ఎలాంటి సూచిక బోర్డు లేకపోవడంతో అధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ దారి కేవలం ఒక బస్సు వెళ్లడానికి మాత్రమే సౌకర్యం ఉంది మలుపు తిప్పే సమయంలో ఎదురుగా వచ్చే వాహనాన్ని తప్పించడానికి కూడా స్థలం లేకపోవడంతో ప్రమాదం జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ప్రమాదాలు . జరిగిన తర్వాత చర్యలు తీసుకునే కంటే జరగక ముందే తగిన చర్యలు తీసుకుని ఎలాంటి ప్రాణాహాని జరగకుండా సంబంధిత అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేసి రెండు బస్సు లు వెళ్లే విధంగా రోడ్డును వెడల్పు చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.



## శాస్త్రోక్తంగా సామూహిక యజ్ఞోపవీత ధారణ

చౌడేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త



మండల కేంద్రమైన చౌడేపల్లి కన్యకాపరమేశ్వరీ ఆలయంలో శ్రావణ పౌర్ణమి సందర్భంగా ఆర్యవైశ్యుల సామూహిక యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణమాసం, శ్రవణా నక్షత్రం, శనివారం, పౌర్ణమిని పురస్కరించుకొని వేద పండితుడు సరస సరేష్‌దీక్షతులచే నిర్వహించారు. దిండుకుర్తి సురేష్‌కుటుంబసభ్యులుఉభయదారులుగావ్యవహరించారు. వారిచేయజ్ఞోపవీతాలు, తీర్థ ప్రసాదలందించారు.

## శ్రీవారి సేవలో విశ్రాంత డిఎస్పీ ప్రసాదం పంపిణీ

పుంగనూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త



విశ్రాంత డిఎస్పి, తెలుగుదేశం నాయకుడు కనుమకుంట సుకుమార్ బాబు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం శ్రీవారి ఆలయంలో ప్రసాదం పంపిణీ జరిగింది. ఏటా శ్రావణమాసంలో వచ్చే అన్ని శనివారాలలో ఆయన కుటుంబం ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాల పంపిణీ నిర్వహిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామిని అత్యంత శ్రద్ధ భక్తులతో పూజించే శ్రావణ శనివారాలలో భక్తులకు ప్రసాదాలు వితరణ చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రగతి ప్రదాత వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షురాలు కనుమకుంట సులోచన పార్టీ నాయకులు సుకుమార్ స్నేహబంధం, రవికుమార్ శెట్టి లతోపాటు విశ్రాంత ఉద్యోగులు భక్తులు పాల్గొన్నారు.

## ప్రేమానుబంధాలకు ప్రతీక రాఖీ పండగ

పూతలపట్టు, ఆగస్టు 9, ప్రభాతవార్త



అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల ప్రేమానుబంధాలకు ప్రతీక రాఖీ పండుగను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుంటూరు మురళి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ చరిత్రలో అణువణువునా నిక్షిప్తమైన సాంప్రదాయ పండుగ కులమతాలకు అతీతంగా ప్రతి సోదరీ, సోదరునికి ప్రేమను ప్రతిరూపంగా జరుపుకున అపూర్వకమైన వేడుక రాఖీ కట్టి భరోసానిచ్చే రక్షణ కవచమే ఈ రక్షాబంధన్ శుభవేళ మీ ఇంట ఆనందాలు వెల్లివిరి యాలని ఆశిస్తూ మీకు మీ కుటుంబ సభ్యులకు అక్కాచెల్లెళ్లకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహేష్‌బాబు అభిమానులచే బధిరవిద్యార్థులకు అన్నదానం

కుప్పం, ఆగస్టు 9 ప్రభాతవార్త



ప్రముఖ సినీ నటుడు మహేష్‌బాబు జన్మదిన వేడుకలను శనివారం కుప్పంలో మహేష్‌బాబు అభిమానులు కంగుంది యువరాజ్, గిరిల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కుప్పం సమీపంలోని విక్టరీ బధిర పాఠశాలలో చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి పంచారు. అనంతరం విద్యార్థులకు పెద్ద ఎత్తున అన్నదాన జరిపారు. రాత్రి కంగుంది గ్రామంలో కేక్ కట్ చేసి అన్నదానం జరిపారు. ఈసందర్భంగా యువరాజ్ మాట్లాడుతూ తమ అభిమాన నటుడు మహేష్‌బాబు మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని అలాగే ఆయన చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు తమకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. కార్యక్రమంలో బధిర పాఠశాల నిర్వాహకులు గోవిందరాజులు, సర్పంచ్ ధనశేఖర్, సంతోష్, నరేష్, వంశీ, మహేష్‌బాబు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేనచే మహిళలకు చీరలు పంపిణీ

కుప్పం, ఆగస్టు 9 ప్రభాతవార్త



రాఖీ పౌర్ణమి సందర్భంగా డిసిఎం పవన్ కళ్యాణ్ పిఠాపురంలో వెయ్యిమంది వితంతువులకు చీరలు పంచిన కార్యక్రమం స్ఫూర్తితో శనివారం కుప్పం జనసేన కార్యాలయంలో ఆ పార్టీ ఇన్‌చార్జ్ నరేష్ అధ్వర్యంలో 25మంది వితంతువులకు ఉచితంగా చీరలు, మిఠాయి డబ్బాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గొప్పమానవతావాది అయిన డిసిఎం పవన్ కళ్యాణ్ అడుగు జాడల్లో తాము నడుస్తామని ఇలాంటి కార్యక్రమాలు తమకు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో వీర మహిళలు నవనీత, వరలక్ష్మి, దివ్య, కస్తూరి, సరసమ్మ, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడవితల్లిముద్దుబిడ్డలకు అండగా కూటమి ప్రభుత్వం

రామకుప్పం, ఆగస్టు 9 ప్రభాతవార్త



అడవితల్లి ముద్దుబిడ్డలైన ఆదివాసీ, గిరిజనులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. శనివారం రామకుప్పంలో ఎఐబిఎస్ఎస్ అధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా॥బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం గిరిజనులు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గిరిజనులకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో లబ్ది పొందాలని కోరారు. నియోజకవర్గంలో ఉన్న గిరిజనుల అభ్యున్నతికి గిరిజన గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమాల్లో టిడిపి మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, నేతలు ఆంజనేయరెడ్డి, రామూర్తి, సాంబశివం, కడ సభ్యుడు రామచంద్ర, కామ రాజునాయక్, రవి నాయక్, కృష్ణానాయక్, చంద్రబాబునాయక్‌తో పాటు స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్లకు 16మంది ఎంపిక

కుప్పంరూరల్, ఆగస్టు 9ప్రభాతవార్త



కుప్పం లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు వందమంది శిబిరంకు హాజరు కాగా వైద్యులు వారికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత ఆపరేషన్లకు పదహారు మందిని ఎంపిక చేశారు. శిబిరానికి హాజరైన వారికి అక్షయ స్కూల్ ఛైర్మన్ డా॥ శరవణన్ భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సలహాదారు మహేష్, అధ్యక్షులు డా॥ సుదర్శన్, వైస్ ప్రెసిడెంట్ పిజి సెల్వం, కార్యదర్శి శివ, సభ్యులు జయరాం నాయుడు, వరదరాజులు, ఏకాంబరం, సతీష్ పాల్గొన్నారు.

## పోలీసుల విస్తృత తనిఖీలు

– జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్, 11 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

చిత్తూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త:



ప్రజల భద్రత, రక్షణ ప్రధాన లక్ష్యంగా తీసుకుని నేరాలు, అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లా పోలీసు యంత్రాంగం శుక్రవారం రాత్రి మొత్తం జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, సబ్ ఇన్స్‌పెక్టర్లు, ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు వారి పరిధిలో రాత్రంతా విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో జిల్లా వ్యాప్తంగా రికార్డులు లేని 11 ద్విచక్ర వాహనాలు, 30 అక్రమ మద్యం బాటిళ్ళు పట్టుబడ్డాయి. ఈ సందర్భంగా పోలీసులు ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానస్పద వ్యక్తులు, వాహనాలను గమనిస్తే సత్వరం తమకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

**చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా తనిఖీలు** చిత్తూరు టుటౌన్ పరిధిలోని రాజుగుడి వెనుక భాగం కార్డెన్ అండ్ సెర్చ్‌లో భాగంగా శనివారం రాత్రి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య రాజుగుడి ప్రాంత ప్రజలతో సమావేశం నిర్వహించి అపరిచితులు ఎవరైనా వస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ ప్రాంతంలో పోలీసులు విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు.

## కూటమి ప్రభుత్వంతోనే గిరిజనుల సంక్షేమం

– రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్

చిత్తూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త:



గిరిజనుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు చేపట్టి వాటిని పక్కాగా అమలు చేస్తోందని రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్ అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం బడ్జెట్‌లో 8,159 కోట్ల రూపాయలు కేటాయించిందని, గిరిజన గ్రామాల్లో విద్యుత్ పునరుద్ధరించడానికి 85 చెంచు గూడెంలలో 2.22 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే రద్దయిన జివోనెం.3కు ప్రత్యామ్నాయంగా త్వరలో మరొక జిఓను ప్రభుత్వం తీసుకురానుందని, అలాగే బాబు జగ్జీవన్‌రామ్ పథకం కింద గిరిజనులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అలాగే గిరిజనుల సొంతింటి కల సకారం చేయడానికి ఆదివాసి గిరిజనులకు రూ.1 లక్ష, గిరిజనులకు రూ.75 వేలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటోందన్నారు.

## మహాత్మునికి శనివార పూజలు

పుంగనూరు రూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త



పట్టణంలోని 50 రాళ్ల మరవ వద్ద వెలసి ఉన్న శ్రీ శని మహాత్ముని ఆలయంలో శ్రావణమాసం మూడో శనివారం సందర్భంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చారు. పురోహితులు వేద మంత్రోచ్చారణ తో స్వామివారికి అభిషేకాలు, పూజల అనంతరం శని మహాత్ముని మూర్తి శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు.

## కడుపునొప్పితో విద్యార్థిని మృతి

చౌడేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త



కడుపునొప్పి బాధతో ఆసుపత్రిలో చేరిన విద్యార్థిని మృతి చెందింది. కుటుంబ సభ్యుల కథనం మేరకు...మండలంలోని దుర్గసముద్రం పంచాయతీ కేతనపల్లికి చెందిన బాలసుబ్రమణ్యం కుమార్తె రెడ్డీశ్వరీ(15) చారాల ఉన్నతపాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. బాలిక కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతుండేది. ఈ క్రమంలో బాలికను మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వ్యాధి తీవ్రత అధికం కావడంతో శనివారం రెడ్డీశ్వరీ మృతి చెందింది. దీంతో మృతురాలి కుటుంబంలో విషాదఛాయలు అలుముకొన్నాయి. ఉన్నత చదువులు చదివించి వృద్ధాప్యంలో ఆదుకొంటుందనుకొంటే మాయదారి కడుపునొప్పి కడుపుకోత మిగిల్చిందని మృతురాలి తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు.

## రాజనాలబండపై వైకాపా పూజలు

చౌడేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త



సత్యప్రమాణాలకు పేరుగాంచిన రాజనాలబండపై వైకాపా ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డికి న్యాయస్థానంలో బెయిల్ మంజూరు కావాలని కోరుతూ 101 కొబ్బరి కాయలను కొట్టి మొక్కుకున్నారు. వైకాపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నడింపల్లి దామోదర్‌రాజు, మండలాధ్యక్షుడు గౌడప్పగారి నాగభూషణరెడ్డి, నాయకులు మిద్దింటి శంకరనారాయణ, అనుప్రియ, పవన్‌రాయల్, రుక్మిణమ్మ, రవిచంద్రారెడ్డి, జంగాలపల్లి రమణ, శ్రీరాములు, హరీష్‌రాయల్, వెంకటేష్‌రాజు, చెంగారెడ్డి, ఓబులేషు, ఓబుల్‌రెడ్డి, మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజనాలబండ తిరుణాళ్ళను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తాం : టిటిడి

చౌడేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త



రాజనాలబండ తిరుణాళ్ళను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని టిటిడి సూపరిండెంట్ నరేంద్ర ప్రసాద్ అన్నారు. యేటా శ్రావణమాసం 3వ శనివారం నిర్వహించే రాజనాలబండ తిరుణాళ్ళు ఈ యేడు 16, 17తేదీల్లో నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈమేరకు చుట్టుపక్కల గ్రామాల పెద్దలు, అధికారులతో సమీక్షించారు. తిరుణాళ్ళల్లో లడ్డు ప్రసాదం విక్రయించుకొనే హక్కును బోయకొండ శివ రూ. 82వేలకు పాటపాడి దక్కించుకొన్నాడు. అనంతరం తిరుణాళ్ళ నిర్వహణా తీరును చర్చించుకొన్నారు. చుట్టు పక్కల గ్రామాల పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## రేపు చిత్తూరులో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పర్యటన

**కుప్పం, ఆగస్టు 9 ప్రభాతవార్త** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ఈనెల 11వతేది సోమవారం చిత్తూరులో పర్యటించనున్నారు. ఉదయం 8గంటలకు దుర్గా హోటల్ వద్ద చాయ్‌పే చర్చ కార్యక్రమం చేపడతారు. 10గంటలకు కట్టమంచి రామలింగారెడ్డి విగ్రహంకు నివాళులు అర్పించిన అనంతరం హైరోడ్ నుంచి గాంధీ విగ్రహం వరకు తిరంగా ర్యాలీలో పాల్గొంటారు. 12గంటలకు ఎన్‌పిసి పెవిలియన్‌లో జిల్లా బిజెపి కార్యకర్తలతో సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం ఐదు గంటలకు ముఖ్యనేతలతో సమావేశం జరపనున్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## అర్ధగిరిలో ఘనంగా శ్రావణి పౌర్ణమి వేడుకలు

తవణంపల్లె, ఆగస్టు 9 ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన అరగొండ అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానంలో శనివారం శ్రావణి పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతి నెలా ఆలయంలో పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తుంటారు. ఈమేరకు ఆలయ ఈఓ టి.హనుమంతురావు ఆధ్వర్యంలో ఈవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకం, పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే అర్చకులు ఉదయం 11 గంటలకు ఆలయ మండపంలో సుదర్శనహోమం, ఆకుపూజ, వడమాలసేవ, మధ్యాహ్నం సహస్రనామార్చన, ఆకుపూజ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే రాత్రి స్వామివారికి ప్రాకారోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు అలంక రించిన స్వామివారిని ప్రత్యేక పల్లకిపై వుంచి ఆలయం, సంజీవరాయని పుష్కరిని చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. ఈసందర్భంగా భక్తుల కాలక్షేపం నిమిత్తం పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే భక్తులకు అన్నదానం నిర్వహించడంతో పాటు తీర్థ, ప్రసాదాలను అంద జేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం

కాణిపాకం, ఆగస్టు 9 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు శనివారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు బెంగుళూరుకు చెందిన సూర్యచంద్ర అనే భక్తుడు నిత్యాన్నదానంకు 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని దాతలు టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడుకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## గణనాధుని దర్శించుకున్న తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, ఆగస్టు 9 ప్రభాతవార్త:



తెలంగాణా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నంద శనివారంకుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినా యక స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆమెకు ఆలయ సూపరెండెంట్‌లు కోదండపాణి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. వారి వెంట టెంపుల్ ఇన్స్‌పెక్టర్ చిట్టిబాబులతో పాటు చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 35 మంది గర్భవతులకు వైద్యపరీక్షలు

తవణంపల్లె, ఆగస్టు 9 ప్రభాతవార్త:



మండలంలోని తవణంపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం ద్వారా 35 మంది గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో పీహెచ్‌సీకి హాజరైన 35 మంది గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించి హైరిస్క్ గర్భవతులను గుర్తించి చికిత్సలు చేశారు. ఈసందర్భంగా అరగొండ అపోలో సంపూర్ణ ఆరోగ్యపథకం సీఈఓ ప్రేమానంద్, జనరల్ మేనేజర్ అరుణ గంగాధర్, డాక్టర్ గాయత్రిల ఆధ్వర్యంలో ఆస్పత్రికి వచ్చిన గర్భవతులకు పౌష్టికాహారం అందించారు. సీహెచ్‌ఓ జ్ఞానశేఖర్, రాజమణి, పీహెచ్‌ఎన్, జీవకళ, హెల్త్ సూపర్‌వైజర్లు గోపి, రెడ్డెమ్మ, నిర్మలమ్మ, ఆరోగ్య కార్యకర్తలు సుబ్రమణ్యంరెడ్డి, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

## శ్రీ మాణిక్య వరదరాజ స్వామి ఆలయ నోటిఫికేషన్ విడుదల

పుంగనూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త

శ్రీ పరశురాముల వారిచే ప్రతిష్టించబడి, చారిత్రక ప్రసిద్ధి చెందిన పట్టణంలోని శ్రీ మాణిక్య వరదరాజ స్వామి ఆలయ ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్ విడుదలైనట్లు దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి, ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు. ఈనెల 27వ తేదీలోగా ఆసక్తి కలిగిన వారు చిత్తూరు చర్చి వీధిలోని జీవ కారుణ్య అన్నదాన సత్రం వద్ద గల దేవాదాయ శాఖ అధికారి వారికి తమ దరఖాస్తు సమర్పించాలని తెలియజేశారు.

## ఘనంగా హీరో మహేష్‌బాబు జన్మదినోత్సవం

చిత్తూరుహెల్త్, ఆగస్టు 19 ప్రభాతవార్త:




సినీ హీరో, సూపర్‌స్టార్ మహేష్‌బాబు జన్మదినంను చిత్తూరులో శనివారం మహేష్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కెపి శ్రీధర్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహేష్ బాబు జన్మదినం పురస్కరించుకుని ఆయన అభిమానులు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పాలు, పండ్లు అందజేశారు. అలాగే చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మహేష్‌బాబు అభిమానులు జిల్లా అభిమాన సంఘ అధ్యక్షులు కెపి శ్రీధర్ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అసైరాయి, గోవిందు, యోగేష్, మహేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

కుప్పం, ఆగస్టు 9 ప్రభాతవార్త



ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శనివారం కుప్పం ఎన్జీఓ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా కడ సభ్యులు డా॥ బిఆర్ సురేష్‌బాబు హాజరయ్యారు. గిరిజనుల అభ్యున్నతికి సిఎం చంద్రబాబునాయుడు తగు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆదినుంచి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తగు చర్యలు చేపడ్తామన్నారు. కార్యక్రమాల్లో మునిసిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కౌన్సిలర్లు జిమ్‌దాము, జాకీర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగభూషణం, నేతలు సత్యేంద్రశేఖర్, ఉమాపతి, గిరిజన నేతలు పాల్గొన్నారు.

## కుప్పంలో గిరిజనుల భారీ ర్యాలీ

కుప్పం, ఆగస్టు 9 ప్రభాతవార్త



కుప్పం పట్టణంలో గిరిజన, దళిత నేతలు, గిరిజనులు భారీ ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా వారు ర్యాలీ నిర్వహించి రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కడ సభ్యులు రాజ్‌కుమార్ ఈసందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల సమస్యలను సిఎం చంద్రబాబునాయుడు, ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నంల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగభూషణం, దళిత నేత మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మసముద్రం కాలనీలో చేరిన వర్షపు నీరు

రామకుప్పం, ఆగస్టు 9 ప్రభాతవార్త



స్థానిక తిమ్మసముద్రం కాలనీలోని ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరింది. శనివారం మండలంలో ఈదురుగాలులతో కూడినభారీ వర్షం కురిసింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి నీరు వెళ్లే మార్గం లేక కాలనీలోని రోడ్లపై నిండి ఇళ్లల్లో చేరింది. విషయం తెలుసుకున్న టిడిపి మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, నేతలు వెంకటరమణ, నవీన్‌ల సహకారంతో జెసిబి ద్వారా కాలనీలో చేరిన నీరుబయటకు వచ్చేలా చర్యలు చేపట్టారు. కాగా కాలనీలో త్వరలోనే సిసి డ్రైన్లు నిర్మిస్తామని ఆనందరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఐటిడిపి అధ్యక్షుడు గణేష్‌నాయుడు పాల్గొన్నారు.

## గుడి వీధిలో పొగత్రాగటం, పొగాకు అమ్మకాలు నిషేధం

జరిమానాలు విధిస్తున్న పోలీసులు

శ్రీకాళహస్తి, ఆగస్టు 9 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పొగత్రాగటాన్ని అలాగే గుడి వీధి అయిన తేరువీధిలో బీడీలు, సిగరెట్లు మత్తు పదార్థాలైన గుట్కాలు అమ్మకాలను నిషేధించినట్లు అర్బన్ సిఐ డి.గోపి శనివారం తెలిపారు. ముఖ్యంగా శ్రీకాళహస్తీశ్వరాలయ పరిసరాల్లో పొగత్రాగటాన్ని నిషేధించినట్లు ఆయన వివరించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో రావాలి. ఆలయానికి వెళ్ళు తేరువీధిలో పొగత్రాగటాన్ని నిషేధించినట్లు తెలిపారు. ఆయన ఆదేశాలతో శనివారం ట్రాఫిక్‌కు సంబంధించిన కానిస్టేబుల్స్ మునస్వామి, వెంకటేశ్వర్లు పలు దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీ చేసారు. కొందరికి జరిమానా విధించారు. అలాగే విచ్చల విడిగా బహిరంగంగా పొగత్రాగుతున్న వారిని మందలించారు. ఈ వీధిలోని దుకాణ దారులు పోలీసులతో సహాకరించాలని కోరారు. తేరువీధిలోని బంకుల్లో పరిశీలనలు జరిపారు. గతంలో సిఐ గోపి సారధ్యంలో స్వర్ణముఖి బస్ స్టాప్ వద్ద తనిఖీలు జరిపి జరిమానాలు విధించారు.

## జగనన్న కాలనీ హద్దురాళ్ళు: ప్రభుత్వ నిధులు దుర్వినియోగం

తొట్టంబేడు, ఆగస్టు 9 ప్రభాతవార్త



తొట్టంబేడు మండలంలోని కంచనపల్లి గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో దొరికి నోళ్ళకు దొరికినంత దోచుకో అన్నట్లు పరిపాలన సాగిందని జనం విమర్శిస్తున్నారు. వైకాపా హయాంలో నిరుపేదల పేరుతో ఇళ్ళ స్థలాలు, ఇళ్ళను మంజూరు చేసినట్లు ప్రకటించారు. ఈ ముసుగులో కేవలం వైకాపా పార్టీ కార్యకర్తలు, రాజకీయ నాయకుని చుట్టూ ప్రదక్షిణలు చేసే వారి కోసం తహశీల్దార్ల సంతకాలను కూడా ఫోర్జరీ చేసి పట్టాలను జారి చేసారనే విమర్శలు, ఆరోపణలు బహిరంగంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో మండలంలోని కంచనపల్లి సచివాలయం పరిధిలో వందలాది సరిహద్దు రాళ్ళను కొనుగోలు చేసినట్లు సమాచారం. అయితే ఏ లక్ష్యంతో అయితే కొనుగోలు చేసారో కానీ వాటిని సరిహద్దులుగా నాటకుండానే సచివాలయ ఆవరణలో గుట్టగా పోసి ఉంచారు. మరి జగనన్న కాలనీకి నాటారా? లేదా? అనేది అటుంచితే అధికార దుర్వినియోగం నిధుల దుర్వినియోగానికి ఇదో నిదర్శనంగా చెప్పవచ్చు.

## గంగమ్మ ఆలయంలో శ్రావణ పౌర్ణమి అభిషేకాలు

శ్రీకాళహస్తి, ఆగస్టు 9 ప్రభాతవార్త



శ్రావణ పౌర్ణమి సందర్భంగా బిపి అగ్రహారంలోని పెద్ద గంగమ్మ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చనలు జరిపారు. ఈ సందర్భంగా టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్ సభ్యులు రాజ్‌కుమార్ సారధ్యంలో శ్రావణ పౌర్ణమి ప్రాధాన్యతను వివరిస్తూ గోపూజలను నిర్వహించారు. ఆలయంలో గోవిందనామాలను తిలకింపజేసారు. ఆలయ పరిసరాలు భక్తి భావంతో నిండాయి. ఈ సందర్భంగా టిటిడి రక్షణ కంకణాలు, పద్మావతి అమ్మవారి సన్నిధానంలో నిర్వహించిన మాంగల్య పసుపు దారాలను పంచముఖ రుద్రాక్షలనుభక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాల్లో కందస్వామి శెట్టి శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు మల్లెం బాకం మునికృష్ణారెడ్డి, మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ఆరణి మురళిరెడ్డి, జైబాలకృష్ణ, అనందరెడ్డి తదితరులు పర్యవేక్షించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుత్తూరు శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర ఆలయ పాలకమండలి నియామకం

**పుత్తూరు రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త:** పుత్తూరులో వెలసిన శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర ఆలయ పాలకమండలిని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ ఛైర్మన్‌గా దిలీప్ కుమార్, సభ్యులుగా శ్రీధర్, సేతరామన్, పార్దీబన్, మునికుమార్, అమృతవల్లి, వాణి, పూజిత, చిలకమ్మ, ఎక్స్ ఆఫీసియో సభ్యులుగా మురళీధరన్‌లు నియమితులయ్యారు. పుత్తూరు శివాలయం ఆలయ కమిటీలోతమకుఅవకాశం కల్పించిన నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ కి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మిధున్ రెడ్డికి బెయిల్ కోసం ప్రార్ధనలు

సదుం, ఆగస్టు 9, ప్రభాతవార్త



రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి త్వరగా బెయిల్ రావాలని సదుంలో ముస్లింలు శనివారం ప్రత్యేక ప్రార్ధనలు (దువా) నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ త్వరలో మిథున్ రెడ్డికి బెయిల్ వచ్చి ప్రజల్లోకి రావాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సయ్యద్ భాష, వైసీపీ మండల మైనారిటీ అధ్యక్షులు ఖాజాపీర్, ఖమ్రుద్దీన్, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బావాజీ, కాలేశా, మునఫ్, షబ్బీర్, ఎంఎం భాష, అంజద్, సాదిక్, ఛాను, రెడ్డి ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్న వెంకన్నను దర్శించిన హైకోర్టు న్యాయమూర్తి

వడమాలపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త:



మండలంలోని అప్పలాయగుంటలో వెలసిన ప్రసన్న వెంకటేశ్వర స్వామివారిని రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి తుహిన్ కుమార్ కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఉదయం అప్పలాయగుంటకు కుటుంబ సభ్యులతో విచ్చేసిన న్యాయమూర్తికి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అభయ హస్తంతో వెలసిన ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి ఆలయ చరిత్రను అర్చకులు న్యాయమూర్తి, కుటుంబ సభ్యులకు వివరించారు. దర్శనానంతరం ఆశీర్వచనం పలికి తీర్థ, ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీవో హరేంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, ఆలయ అధికారి వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## చండీ హోమంలో ఎమ్మెల్యే ఆరణి

తిరుపతి విద్య, ఆగష్టు 9 ప్రభాతవార్త ః



శ్రీ తాతయ్య గుంట గంగమ్మను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే ఆరణికి ఆలయ ఈవో జయ కుమార్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆ తర్వాత ఆలయంలోని శ్రావణ పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన చండి హోమంలో ఆయన పాల్గొని గంగమ్మ ఆశీస్సులు అందుకున్నారు. ఎమ్మెల్యే వెంట కూటమి నాయకులు రాజారెడ్డి, మహేష్ యాదవ్, తదితరులు ఉన్నారు.

## సెంటర్ ఫర్ ఎక్సెలెన్స్ ఆఫ్ పల్మనాలజీ ఏర్పాటుకు కృషి

తిరుపతి విద్య, ఆగష్టు 9 ప్రభాతవార్త ః



ఆప్సకాన్ 2025 పేరిట జాతీయ సదస్సును సీమాంధ్ర ఛాతి నిపుణుల అసోసియేషన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పల్మనరీ మెడిసిన్, చెస్ ఫిజిషియన్స్ ఫోరం సంయుక్తంగా శనివారం ఆశా కన్వెన్షన్‌లో నిర్వహించాయి. ఈ సదస్సుకు దేశ వ్యాప్తంగా 150 మంది ప్రముఖ పల్మనాలజిస్ట్‌లు,700 మంది డాక్టర్లు హాజరయ్యారు. ఈ సదస్సు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని తెలియజేశారు. రుయా ఆస్పత్రి పరిధిలో సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ ఆఫ్ పల్మనాలజీ ఏర్పాటుకు సహకరించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను సీమాంధ్ర చాతి నిపుణుల అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ ప్రేమానంద్, డాక్టర్ సుబ్బారావులు కోరారు. సీఎం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ చంద్రశేఖర్, సైన్టిఫిక్ కమిటి సభ్యురాలు డాక్టర్ నీతి చంద్రిక, స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీ కుమార్, రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రాధా, ఎస్వీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవి ప్రభు, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ శ్రీహరిరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ బాలకృష్ణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కురుక్షేత్రంలో ఆశువులు బాసిన యోధాను యోదులు

రామచంద్రాపురం, ఆగష్టు 9 ప్రభాతవార్త ః



ఎన్ఆర్ కమ్మపల్లి గ్రామంలో 59వ మహాభారత ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం హరి కథ భాగవతారిణి జ్యోష్న శ్రీ కృష్ణ రాయభారం కథాగానాన్ని ,అలాగే శ్రీ కృష్ణ కళానాట్యమండలి వారు పౌరాణిక నాటక రూపంలో ప్రదర్శించిన కురుక్షేత్ర యుద్ధ సన్నివేశాలు ఆహుతులు ఆకట్టుకునే విధంగా ఆలపించి, ప్రదర్శించారు.బెంగుళూరుకు చెందిన బెంగుళూరు బాబు, భానుప్రియ దంపతులు మూడు పూటలా భక్తులకు అన్నదానం చేశారు. ప్రధాన అర్చకులు హరి ఆచారి, అర్చకులు అరవింద ఆచారి దివంగత అర్చకులు బ్రహ్మర్షి వెంకటరత్నమాచారి, శిష్య బృందం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

***నేడు అగ్ని గుండ ప్రవేశం ః*** మహాభారత ఉత్సవాలను పురస్కరించుకుని నేడు ఆఖరి రోజున ఆదివారం రాత్రి అగ్నిగుండ ప్రవేశం నిర్వహించనున్నట్లు ధర్మకర్త రమేష్, గ్రామ పెద్దలు తెలిపారు. ఉదయం 10 గంటలకు దుర్యోధన వద కార్యక్రమం అటు పిమ్మట అగ్నిగుండ ప్రవేశం చేయబోవు భక్తులు కంకణాలు ధరించి అగ్నిగుండ ప్రవేశం చేయాల్సి ఉంటుందన్నారు. భక్తులు ఆలయ ధర్మకర్తకు, కార్య నిర్వాహకులకు సహకరించి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ధర్మకర్త రమేష్, గ్రామ పెద్దలు పిలుపునిచ్చారు.

## షిరిడిసాయి మందిరంలో సామూహిక సాయి వ్రతదీక్ష

శ్రీకాళహస్తి,ఆగస్టు 9 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పట్టణంలోని కర్నాల వీధిలో వెలసిన షిరిడి సాయి మందిరంలో శనివారం సామూహిక షరిడి సాయి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు జూలుగంటి గోపి పర్యవేక్షణలో కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.పౌర్ణమి సందర్బంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. నిత్యకళ్యాణం పచ్చతోరణంలా మార్చారు. వీధిలో మామిడి తోరణాలతో ముస్తాబు చేసారు. సిరిడి సాయి దీక్షల సందర్బంగా కలశాన్ని ఏర్పాటు చేసారు. వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా ఆర్యవైశ్య మహిళలు వ్రత దీక్షను నిర్వహించారు. ఆఖండ భజనలు నిర్వహించారు.ఆలయ అర్చకుల సారథ్యంలో నిలువెత్తు సాయినాధుని విగ్రహం ఎదుట సంప్రదాయబద్దంగా దీక్షలు,పూజలు నిర్వహించారు. వ్రత దీక్ష పాటించిన వారి సంకల్పం సిద్దిస్తుందని శుభాలు జరుగుతాయని వివరించారు.

## నియోజకవర్గంలోని భూ సమస్యలను పరిష్కరించుకోండి!

శ్రీకాళహస్తి,ఆగస్టు 9 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని అపరిష్కృత భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసామని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి శనివారం పిలుపు నిచ్చారు. ఈ వేదికను సాక్షాత్తు జిల్లా కలెక్టరే నిర్వహిస్తున్నారు కాబట్టి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకొనుటకు ముందుకు రావాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత వైకాపా పాలనలో ప్రజల భూములను కొందరు భూ బకాసురులు స్వాహ చేసుకున్నారని, అలాగే ప్రభుత్వం భూముల స్వాహాచేసారని ఆయన వివరించారు. అంతేకాక రైతుల చేతుల్లో భూములు. కానీ ఎవరో ఆక్రమించుకొని ప్రభుత్వానికి అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి వివరించారు. ప్రతి గ్రామంలో ఇలాంటి సమస్యలు చోటు చేసుకున్నట్లు తాము నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాల్లో బహిర్గతం అయ్యాయని వివరించారు.కాగా జగనన్న కాలనీల్లో ఇళ్ళ స్థలాల కేటాయింపు మరో కుంభకోణంగా మారిందన్నారు. అంతేకాక రాజీవ్‌నగర్‌లో వైకాపా భూ బకాసురుల కబంద హస్తాల్లో భూములు చోటు చేసుకున్నాయని వివరించారు. కాగా టిడ్కోఇళ్ళకు లబ్దిదారులు లక్షలు చెల్లించగా సుమారు 300 ఇళ్ళు వైకాపా మద్దతు దారుల పేరుతో మార్చుకున్న ఘనత ఉందన్నారు.ఇలాంటి సమస్యలున్న వారు సోమవారం నాటి రెవెన్యూ సదస్సులో హాజరై జిల్లా కలెక్టర్ ద్వారా పరిష్కరించుకోవాలని సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు.ఈ రెవెన్యూ సదస్సు పంచాయతీరాజ్ అతిది గృహం ఆవరనలో ఏర్పాటు చేసినట్లు ఎంఎల్ఏ వివరించారు.

## అధ్వాన్నంగా రోడ్లు: ఆర్అండ్‌బి అధికారులు పట్టించుకోరు

శ్రీకాళహస్తి-పల్లం రోడ్డును పట్టించుకోరా?

శ్రీకాళహస్తిరూరల్,ఆగస్టు 9 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పలు రోడ్లు అధ్వాన్నంగా మారాయి. శ్రీకాళహస్తి మండలంలోని పలు రోడ్లను మాజీ మంత్రి గోపాలకృష్ణారెడ్డి ఆర్అండ్‌బి మంత్రిగా ఉన్నపుడు శ్రీకాళహస్తి-పల్లం, శ్రీకాళహస్తి- రామాపురం- పాపానాయుడుపేట, శ్రీకాళహస్తి- తొండమనాడు- పాపానాయుడుపేట రోడ్లను ఆర్అండిలో కలిపారు. అప్పటిలో ప్రత్యేక నిధులతో రోడ్లకు సింగారాలు కల్పించారు. ఐదేళ్ళ వైకాపా పాలనలో రోడ్ల మీద తట్టెడు మట్టి పోయలేదు.అంతేకాక మంజూరు అయిన నిధులతో వేసిన రోడ్ల నాణ్యత గురించి పట్టించుకోలేదు. దాంతో గ్రామీణ రోడ్ల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి-పల్లం రోడ్డు సుమారు 15కిలో మీటర్లు. ఈ రోడ్డు దొమ్మరపాళెం క్రాస్ నుంచి పల్లం వరకు రోడ్డు విస్తరణ కార్యక్రమాలను వైకాపా హాయంలో చేపట్టారు. అదికూడా నాణ్యత పరిశీలిస్తే కంకర చల్లి బిల్లులుస్వాహ చేసారని చెప్పవచు. శ్రీకాళహస్తి నుంచి సుమారు రెండు కిలో మీటర్ల రోడ్డు సింగిల్‌రోడ్. తరువాత వెడల్పు చేసారు.అయితే దొమ్మర పాళెం క్రాస్ వద్ద లోలెవల్ వంతెన దాని పక్కనే శ్రీకాళహస్తి మండలం ముచివోలుకు వెళ్ళె మార్గం మలుపు. ఇక్కడ రోడ్డు తటాకంగా మారింది. ఇక వర్షం పడి నీళ్ళు నిలిస్తే ఏం జరుగుతుందో శివయ్యకే ఎరుక. అయితే ఈ మలుపువ ద్ద ధ్వంసమైన రోడ్డును గురించి ఆర్అండ్‌బి శాఖ పట్టించుకోవటం లేదనే విమర్శలు ఉన్నాయి.ఇప్పటికైనా ఈ రోడ్డు దుస్థిని పరిశీలించి కనీసం గుంతలకు తట్టెడు మట్టి అయినా పోస్తే ప్రమాదాలు తప్పుతాయి.

## ఆకుల సతీష్ కుమార్‌కు పలువురు అభినందనలు

**తిరుపతి కలెక్టరేట్, ఆగష్టు 9 ప్రభాతవార్త ః** భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) తిరుపతి జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ఆకుల సతీష్‌కుమార్‌ను శనివారం స్థానిక గాంధీరోడ్డులోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో పలువురు ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఇలాంటి పదవులు మరెన్నో పొందాలని వారు ఆకాంక్షించారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి పదవి ఇచ్చిన రాష్ట్ర కార్యదర్శి శీనప్పకు, జాతీయ, రాష్ట్ర, జిల్లా నూతన కార్యవర్గానికి ఆకుల సుబ్రమణ్యం సతీష్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. సంఘ్ బలోపేతానికి, కార్మికుల సమస్యలపై నిరంతరం యుద్ధ సైనికులా పోరాడుతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ రాష్ట్ర, జిల్లా, జాతీయ నేతలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను ఆదుకుంటా

రామచంద్రాపురం, ఆగష్టు 9 ప్రభాతవార్త ః



మృతుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటానని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. శనివారం అనుప్పల్లిలో ఇటీవల మృతి చెందిన బొడ్డు లోకయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం కొత్త వేప కుప్పంలో మృతి చెందిన సుబ్రమణ్యం మృత దేహానికి స్థానిక నాయకులతో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు జనార్ధన్ చౌదరి, మాజీ ఎంపీపీ తానుకొండ కేశవ నాయుడు, బింధు మాధవి, నాయకులు నరసింహారెడ్డి, ఉమాపతి నాయుడు, కోరా ప్రసాద్, సురేందర్ నాయుడు, ముని సోమురాయులు రామిరెడ్డి, బొడ్డు మునిరాజ, రూపుసుందర్ రాయల్, ప్రకాష్ యాదవ్, సిద్ధయ్య యాదవ్, నాగార్జున యాదవ్, తాటికొండ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన కుటుంబాలకు సబ్సిడీపై రుణాలు మంజూరు చేయాలి

రేణిగుంట ఆగస్టు 9 ప్రభాతవార్త



రాష్ట్రంలోని గిరిజన కుటుంబాలకు ఆర్థిక సాధికారత కోసం సబ్సిడీపై రుణాలు మంజూరు చేయాలని రేణిగుంట మండల గిరిజన సంఘం నేతలు డిమాండ్ చేశారు. అంతర్జాతీయ గిరిజన దినోత్సవం రేణిగుంట జిఎం వీధిలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల కార్యదర్శి కొండ్రెడ్డి ఈశ్వరమ్మ మాట్లాడుతూ గిరిజన తెగ ఇప్పటికీ వెనుకబడి ఉందన్నారు. వారికి ఆర్థికపరమైన సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుపేద కుటుంబాలకు ఇంటి పట్టాలి ఇచ్చి హౌసింగ్ ద్వారా ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ప్రతి గిరిజన కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గిరిజన సంఘం మండల నేతలు చిట్టేటి ప్రసాద్, మునుస్వామి, గొల్ల వెంకటరమణ, రాముడు, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా

రేణిగుంట ఆగస్టు 9 ప్రభాతవార్త



కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటాద్రి యాదవ్ అన్నారు. భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా సంయుక్త కార్యదర్శి గా పూల వెంకటాద్రి యాదవ్ రాష్ట్ర కార్యదర్శి సీనప్ప చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీలో పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. సాధారణ కార్యకర్త నుండి భారత ఉపరాష్ట్రపతి వరకు ఎన్నో పదవులు నిర్వహించిన వెంకయ్య నాయుడు ఇందుకు నిదర్శనం అన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ కార్మికుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి... శ్రీ లోచన

రేణిగుంట ఆగస్టు 9 ప్రభాతవార్త



మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఈకెపిఎం యు ఎస్ ఏ వాలంటరీ లోచన అన్నారు. రేణిగుంట మండలం జి పాలెం పంచాయితీ పద్మా నగర్ లో 25 మంది మహిళలకు మూడు నెలలు టైలరింగ్‌లో సోషల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో యూఎస్ఏ ఆర్థిక సహాయంతో శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తయిన 25 మంది మహిళలకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలదొక్కునప్పుడు కుటుంబం బాగుపడుతుందని తద్వారా గ్రామం ఆపై దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ ట్రైనింగ్ సిర్డ్స్ సంస్థ ద్వారా నిర్వహించామన్నారు. కార్యక్రమం చివరిలో శ్రీ లోచన ను టైలరింగ్ నేర్చుకున్న మహిళలు సన్మానించారు. కార్యక్రమంలో శ్రీ విభూషవర్ధన్, చిన్నారి దివిజ, సిర్డ్స్ సంస్థ కోఆర్డినేటర్ తేజవతి, హరిబాబు, శిక్షకురాలు మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## యస్‌సిలకు జగన్‌మోహన్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

రాష్ట్ర యస్‌సి సెల్ ఉపాధ్యక్షులు వాసు డిమాండ్

నింద్ర, ఆగస్టు 9 ప్రభాతవార్త :



యస్‌సిలకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని టిడిపి రాష్ట్ర యస్‌సి సెల్ ఉపాధ్యక్షులు ధశరథ వాసు డిమాండ్ చేసారు. శనివారం మండల కేంద్రంలో టిడిపి రాష్ట్ర యస్‌సి సెల్ ఉపాధ్యక్షులు ధశరద వాసు విలేకర్లు సమావేశంలో మాట్లాడుతూ ఈమధ్యకాలంలో పరామర్శ కోసం వెళ్ళినప్పుడు తన కాన్వాయ్ ఢీకొని వృద్ద దళితుడు సింగయ్యను ప్రాణాలు కోల్పోయేలా చేసి, ఆ విషాద ఘటనను దాచిపెట్టేందుకు వైసిపి ఆడిన ఆబోంకు రాజకీయాన్ని రాష్ట్ర ప్రజలందరు కళ్ళారా చూసారన్నారు. రు.ఆసమయంలో కూడా మా కార్యకర్తని మేమే చంపుకున్నా ఏమైంది అని నిస్సిగ్గుగా మాట్లాడటం,దళితుల ప్రాణాలకు గౌరవానికి వైసిపి పార్టీ ఎంత విలువ ఇస్తుందో స్పష్టంగా అర్థం చేసుకొవచ్చునన్నారు.

## తిరుచ్చివాహనంపై కల్యాణ వేంకటేశ్వరుని కాటాక్షం

నారాయణవనం, ఆగస్టు 9 ప్రభాతవార్త :



నారాయణవనంలోని కల్యాణవెంకటేశ్వరుని ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. అంతకు ముందు అమ్మవారిని,స్వామివారిని సుప్రభాత సేవలతో మేల్కొలిపి, శుద్ధి, పుణ్య వచనం, గంట, అర్చన, బలి, తోమాలసేవ, నిత్యకైంకర్య పూజ కార్యక్రమాల అనంతరం పాలు, పెరుగు, నెయ్యి వంటి సుగంధద్ర వ్యాలతో అభిషేకించారు. అనంతరం అమ్మ వారిని వివిధ రకాల పుష్పాలతో సుమనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై అదిరోహించి ఊరేగించారు. అనంతరం 5 గంటల నుంచి గంట పాటు ఊంజల్‌సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని టెంకాయ హారతులు, నైవేద్యం సమర్పించుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నెయ్యి దీపాలను వెలిగించారు. టిటిడి అధికారులు భక్తులకు అమ్మవారి ప్రసాదాలను అందించారు.

## పాకాల నుంచి పీలేరుకు బస్ సౌకర్యం కల్పించండి

పాకాల, ఆగస్టు 9, ప్రభాతవార్త



పాకాల నుంచి పీలేరు మీదుగా రాయిచోటి వరకు బస్సు సౌకర్యం లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కనీసం ఈ మార్గానికి రెండు బస్సులైన కేటాయించి నడపాలి ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల సౌకర్య కల్పనలో ముందు వరుసలో వున్న పులివర్తి నాని ప్రతినిద్యం వహిస్తున్న పాకాల నుంచి గత ఐదు సంవత్సరాల నుండి పీలేరుకి బస్సులు లేవని కొత్త సర్వీసులు ఏర్పాటు చేయమని ఏపిఎస్ఆర్టిసి అధికారులను సర్వసభ్య సమావేశంలో పలువురు కోరగా ఇంత వరకు స్పందన రాలేదు. నిత్యం విద్య, వైద్యం, ఉద్యోగ, వ్యాపారా రీత్యా పాకాల నుంచి పీలేరు, రాయచోటి లాంటి దూర ప్రాంతాలకు ప్రయాణం చేసి వారి కోసం బస్ సౌకర్యం కోరగా ఆర్ టీ సి ఉన్నతాధికారులలో చలనం రాకపోవటం చాలా బాధాకరం అని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఎంఎల్ఏ నాని చొరవ ఈ మార్గంలో నూతన బస్సు సౌకర్యం సాకారం కావాలని స్థానిక ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

## ఎన్‌టిఆర్ సప్లై ఛానల్‌కు మోక్షం కలిగేనా..?

- ఇన్నేళ్ల ఎదురుచూపులకి ఇకనైనా సమాధానం దొరికేనా..

పాకాల, ఆగస్టు 9, ప్రభాతవార్త



పాకాల మండలం పరిధిలో దామలచెరువు నుంచి పాకాల చెరువు వరకు గొలుసుకట్టు చెరువులకు ఎన్టీఆర్ సప్లై ఛానల్ గత పాలకులు ఇన్నేళ్లు సరైన మెయింటినెన్స్ చేయలేక నిర్లక్ష్యంగా వదిలేసారు. సప్లై ఛానల్కు ఉన్న షట్టర్ గేట్లు పూర్తిగా పాడైపోయాయి కిందికి జారి వంకలో పడిపోయాయి. ప్రస్తుతం వర్షాలు పడుతూ ఉండడం రైతులు ఈ సారైనా సప్లై ఛానల్ ఎర్త్ జంగిల్ క్లియరెన్స్ పూర్తి చేసి అన్నదాతలకు సాగు ప్రజలకు త్రాగు నీరు ఇస్తారని ఎదురుచూస్తున్నారు. సప్లై ఛానల్ మొదట్లో మల్లప్పగారిపల్లి చెరువు వరకు సైడ్ వాల్లు ఎత్తు చేస్తే గాని సరైన రీతిలో నీటిని డ్రా చేయడం సాధ్యం కాదు. సాగు మరియు త్రాగునీటి అవసరార్థం ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సప్లై ఛానల్ మరమ్మతులు పనులు పూర్తి చేసి చెరువులకు నీటిని అందిస్తారని రైతులు ఆయకట్టుదారులు ఎదురు చూస్తున్నారు.

# తిరుపతి డివిజన్

## శాస్త్రోక్తంగా ఛండీహోమం



**తిరుపతి రవాణ, ఆగస్టు 9 ప్రభాతవార్త** తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో శ్రావణపౌర్ణమి సందర్భంగా శనివారం ఉదయం చండీహోమం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో హోమగుండం వెలిగించి వేదమంత్రాలతో పూజలు చేశారు. అనంతరం పూర్ణహుతి సమర్పణతో చండీ హోమం ముగిసింది. ఆలయ ఈఓ జయకుమార్, సిబ్బంది భక్తులకు అమ్మవారి దర్శనం చేయించి ప్రసాదం పంపిణీ చేశారు.

## బ్రహ్మోత్సవాలకు బస్సులు సిద్ధంచేయండి

తిరుపతిరవాణ, ఆగస్టు 9 ప్రభాతవార్త

సెప్టెంబర్ 23నుండి తిరుమలలో జరిగే శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఆర్టీసి బస్సులను సిద్ధంచేయాలని ఆర్టీసి ప్రజా రవాణాఅధికారి జగదీశ్ తెలిపారు. త్వరలోనే విద్యుత్‌తో నడిచే బస్సులు యాభైవరకు వస్తున్నాయని, ఈ బస్సులను బ్రహ్మోత్సవాలకు ముందే ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇప్పుడున్న బస్సుల కండీషన్, ఇంజిన్ సామర్థ్యం, ఘాట్‌లో సురక్షిత ప్రయాణం వాటిని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. అదేగాక 15వతేదీ నుండి స్త్రీశక్తి పథకానికి బస్సులను సకాలంలో నడపాలని, మహిళ ప్రయాణీకులకు అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు.అన్ని సదుపాయాలు బస్టాండ్లలో ఏర్పాటుచేయాలన్నారు.

## రాఖీపౌర్ణమిన వైభవంగా నగర సంకీర్తన



**తిరుపతిరవాణ, ఆగస్టు 9 ప్రభాతవార్త** శ్రావణపౌర్ణమి రాఖీపౌర్ణమిన శనివారం ఉదయం వేడుకగా నగర సంకీర్తన చేపట్టారు. రాయలసీమ రంగస్థలి సంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి,కళాకారులు తిరుపతి క్షేత్రంలో వేకువజామున భజనమండలి సభ్యులతో కలసి ఎంతో ఇష్టమైన గోవిందనామాలతో భజనలు చేసుకుంటూ నగరసంకీర్తన జరిపించారు. ఈ సందర్భంగా కళాకారులు, నగరవాసులకు ఒకరినొకరు రాఖీకట్టుకుని స్నేహబంధం చూపారు. అనంతరం స్వీట్లు,ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగరసంకీర్తనమండలి సభ్యులు గుండాల గోపీనాథరఎడ్డి, వాసుదేవరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, మునినాథరెడ్డి, భాస్కరాచారి, మురళి, మేకల గంగయ్య, నరసింహారెడ్డి, పద్మావతి, సిద్దమ్మ, అరుణ, జయమ్మ, పార్వతి,మునేంద్రరెడ్డి, కోటి,మునికృష్ణారెడ్డి, మోహన్, రెడ్డిబాబు,కల్పన తదితరులు పాల్గొన్నారు

## పేట ధర్మరాజుల స్వామి అలయానికి భారీ బందోబస్తు

శ్రీకాళహస్తిరూరల్,ఆగస్టు 9 ప్రభాతవార్త



ఏర్పేడు మండలంలోని పాపానాయుడుపేటలో వెలసి నద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం అగ్నిగుండం ప్రవేశం నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాలనుంచి వేలాది మంది తరలి వస్తారు.కాబట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా బందోబస్తును ఏర్పాటు చేసినట్లు డివైయస్‌పి శ్రీనివాసరావు తెలిపారు. మండల సిఐ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డిలతో 200 మంది పోలీసులను బందోబస్తుగా నియమిస్తున్నట్లు వివరించారు.

## ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

తొట్టంబేడు,ఆగస్టు 9 ప్రభాతవార్త



త్రైత సిద్ధాంతం ప్రభోధసేవా సమితి సారధ్యంలో శ్రీకాళహస్తిలో శ్రీ కృష్ణజన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు.ఈ నేపధ్యంలో శనివారం తొట్టంబేడు సిఐ తిమ్మయ్య,ఎస్ఐ కె.బలరాంల సారధ్యంలో ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఇందూ జ్ఞాన వేదిక శ్రీకాళహస్తి కమిటి సారధ్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను మండలంలోని సుబ్బానాయుడు కండ్రిగలో ఆగస్టు 16 నుంచి 17 వరకు నిర్వహించబడుతుందని నిర్వాహకులు వివరించారు. 17నశ్రీకృష్ణ విగ్రహాన్ని ఊరేగింపు జరుపుతారని వివరించారు.

## నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారోత్సవం

శ్రీకాళహస్తి,ఆగస్టు 9 ప్రభాతవార్త



రాబోవు స్వాతంత్ర్యదినోత్సవం సందర్బంగా పూర్వవైభవం తీసుకురావటానికి కృషి చేస్తామని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులు డాక్టర్ బిజె ప్రసాద్ అన్నారు. క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించారు. స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఆదేశాలతో మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెట్టి అధ్యక్షతన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిపారు.అధ్యక్షులుగా బిజె ప్రసాద్, కార్యదర్శిగా మన్మధరావు,కార్యవర్గ సభ్యులుగా జి.కృష్ణప్రసాద్,ఎం.దుర్గాప్రసాద్, వి.నరేంద్రబాబు,పి.రవీంద్రబాబు, పిబి పార్థసారధి, వి.మురళినాయుడు, సి.మునికృష్ణారెడ్డి, వివిఎస్ఎనన ప్రసాద్,చిరంజీవులు ప్రమాణ స్వీకారం చేసారు.వారిని ఉచిత రీతిన సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో మాజీ సభ్యులుచిన్నా,అన్వర్‌బాషా, టిడిపి నాయకులు రెడ్డివారి గురువారెడ్డి, గుమ్మడి పూడి దరశరథాచ్చారి,కాసరం రమేష్,మునిరాజయాదవ్ పేట బాలాజి,చలపతి తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలోఎస్ఎస్ఏ ప్రాజెక్టు డైరెక్టర్

శ్రీకాళహస్తి,ఆగస్టు 9 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం సర్వశిక్షా అభియాన్‌రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. వారికి సీనియర్ దేశం నేత లక్కమనేని మధుబాబు సారధ్యంలో స్వాగతం పలికారు. ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రుద్రాభిషేకంను జరిపించుకున్నారు.వారికి ఏర్పాట్లను మధు పర్యవేక్షించారు. తరువాత మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ఆశీర్వదించారు.

## రైతుసదస్సును విజయవంతం చేయండి: ఆర్‌డిఓ

తొట్టంబేడు,ఆగస్టు 9 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి ఈ నెల 11న నిర్వహించే రైతుల భూ సమస్యల పరిష్కారానికి సహకరించాలని ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి శనివారం తెలిపారు. ఇటీవల అన్నదాత సుఖీభవ కార్యక్రమం సందర్బంగా రైతులు పలు సమస్యలను ప్రస్తావించారని ఈ మేరకు స్పందించిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ ఈ నెల 11న సదస్సు నిర్వహించి భూ సమస్యలను పరిష్కరించుటకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారని ఈ మేరకు ఈ నెల 11 సోమవారం పంచాయతీరాజ్ అతిథి గృహం వద్ద ప్రత్యేక సమావేశం ఉదయం 9.30గంటలకు ఏర్పాటు చేసినట్లు ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఈ సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డిఓ పిలుపు నిచ్చారు.

## 12న సారథ్యం విజయవంతం చేయండి

తిరుపతిరవాణ,ఆగస్టు 9 ప్రభాతవార్త



రాష్ట్రబిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ తొలిసారిగా 12వతేదీ మంగళవారం తిరుపతికి వస్తున్నందున సార ధ్యం విజయ వంతంచేయాలని బిజెపి నాయకులు కో రారు. తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుండాల గోపీ నాథరెడ్డి, దీపక్ యాదవ్, కరుణాకర్‌రెడ్డి, సుదర్శన్, గురవారెడ్డి, చంద్రబాబుయాదవ్, కల్యాణి, తొం డమనాటి సుబ్రమణ్యంరెడ్డి, వెంకటేశ్ తదితరులు కలసి పెద్దకాపులేఔట్, పెద్దకాపువీధి, తాతానగర్‌లో సభ్యత్వం ఉన్న వారికి, రప్ప్రజలకు ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. మంగళవాం ఉదయం 9గంటలకు అధ్యక్షుడు మాధవ్ కార్యక్రమం ఉంటుదని, అందరూ హాజరై విజయవంతం చేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు

## పవన్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 9 ప్రభాతవార్త ః** దళిత బిడ్డ పవన్‌ను రౌడీ షీటర్ అనిల్‌కుమార్‌రెడ్డి, అతని అనుచరులు కొట్టి గాయపరిచి సోషల్ మీడియాలో వైరల్ చేయడం దారుణమని, అలాంటి వారిపై తిరుపతి జిల్లా ఎస్పీ, కూటమి ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని తిరుపతి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అండ్ విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ మెంబర్ వాల ముని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియాలో వైరల్ అయి పవన్‌పై జరిగిన దాడిని ఆయన ఖండించారు. గత ప్రభుత్వంలో దళిత, గిరిజన బిడ్డలపై అనేక దాడులకు పాల్పడ్డారని బాధపడ్డారు. తిరుపతిలో భూమన కుటుంబం ఇంకా అధికారంలో ఉన్నట్లు ప్రవర్తిస్తున్నారని త్వరలో వారు కూడా ఊచలు లెక్కబెడతారని హెచ్చరించారు. అనిల్‌కుమార్‌రెడ్డి, అతని అనుచరులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## పేదలకు అన్నదానం



**శ్రీకాళహస్తి,ఆగస్టు 9 ప్రభాతవార్త** సినీ హిరో మహేష్ బాబు జన్మదిన సందర్బంగా శనివారం శ్రీకాళహస్తిలో అభిమానులు పట్టణంలోని పలు ప్రాంతాల్లో అన్నదానాలుజరిపారు. ఈసందర్బంగా కూడలి ప్రాంతాల్లో భారీ ఎత్తున బాణ సంచా కాలుస్తూ కూడలి ప్రాంతాల్లో అన్నదానాలు జరిపారు.ఈ సందర్బంగా అభిమానులకు మిఠాయిలు పంచిపెట్టారు. రామసేతు కూడలి వద్ద భారీ ఎత్తున అన్నదానం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ అధ్యక్షుడు సునీల్, ఉపాధ్యక్షుడు వినీల్, కార్యదర్శి సాయి,మహి,జీవన్ తదితరుల పర్యవేక్షణలో అన్నదానం జరిపారు.

### ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారిన...
# కంపెనీ బస్సులకు కళ్లెం!



సూళ్లూరుపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త: పట్టణంలో రోజు రోజుకి పెరిగిపోతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రిం చేందుకు పోలీసులు నడుంబిగించారు. ఇందులో భాగంగా ప్రైవేటు కంపెనీలకు వెళ్లే బస్సులను నియంత్రించే ప్రక్రియ చేపట్టారు. ఇందుకు సంబంధించి శనివారం శ్రీసిటీలో బస్సు ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ మాట్లాడుతూ సూళ్లూరుపేట పట్టణంలో కంపెనీ నుంచి వచ్చే బస్సులతో ట్రాఫిక్ రద్దీ ఎక్కువవుతుందని చెప్పారు. గత కొన్ని నెలల క్రితం కంపెనీ బస్సుల ఆపరేటర్లతో చర్చించి ఉదయం నుంచి రాత్రి వరకు పట్టణంలో పోలీసు వారు సూచించిన పాయింట్లలోనే బస్సులు నిలుపుదల చేయాలని కోరామన్నారు. అలాగే చెంగాళమ్మ గుడి సమీపంలోని వంతెనపై కంపెనీ బస్సుల రాకపోకలు నిషేధమని అప్పట్లో చెప్పామన్నారు. కానీ, అప్పటి సూచనలను కంపెనీ బస్సు ఆపరేటర్లు పక్కనపెట్టి ఇష్టారీతిలో ఎక్కడపడితే అక్కడ బస్సులు ఆపడం, చెంగాళమ్మ గుడి సమీపంలోని వంతెనపై నుంచి బస్సులు నడపడం వంటివి చేస్తున్నారన్నారు. దీంతో ట్రాఫిక్ రద్దీ నియంత్రించాలంటే కష్టతరమవుతుందని చెప్పారు. ఇప్పటికే శిథిలావస్థలో ఉన్న చెంగాళమ్మ గుడి సమీపంలో వంతెనపై కంపెనీ బస్సులు తిరగడం వలన కొంచెం ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా బస్సు ఆపరేటర్లు ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని సిఐ కోరారు. పోలీసుల హెచ్చరికలు పెడచెవిన పెడితే కఠిన తీసుకుంటామన్నారు. అలాగే పార్కింగ్ పేరుతో టౌన్‌లోని రోడ్డుకు ఇరువైపులా బస్సులు నిలుపుదల చేస్తే వెయ్యి రూపాయలు ఫైన్ వేస్తామని చెప్పారు. ఇందుకు బస్సు ఆపరేటర్లు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శ్రీసిటీ సీఐ శ్రీనివాసులు, శ్రీసిటీ సెక్యూరిటీ ఆఫీసర్ రమేష్, తడ, శ్రీసిటీ ఎస్ఐలు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## హాస్టల్స్‌లో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



బాలాయపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త : వెంగమాంబపురం బిసి బాలుర వసతి గృహంలో రాఖి పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. పలు ప్రాంతాల నుంచి విచ్చేసి వసతి గృహంలో చదువుతున్న తమ అన్నలు, తమ్ముళ్లకు సోదరీమణులు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. వార్డెన్ శ్రీనివాసులు, సిబ్బంది కూడా రాఖీలు కట్టించుకొన్నారు. పలు గ్రామాల నుంచి విచ్చేసి తమ సోదరులకు స్వీట్లు తినిపించి, రాఖీలు కట్టి ఉన్నతంగా ఎదగాలని కోరుకుంటూ సోదరీమణులు అక్షింతలు వేసి దీవించారు. పండుగ వేడుకల్లో వార్డెన్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేటలో మహేష్‌బాబు జన్మదిన వేడుకలు



నాయుడుపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త : సినీనటుడు సూపర్‌స్టార్ ప్రిన్స్ మహేష్‌బాబు జన్మదిన వేడుకలను మేరివృద్ధాశ్రయంలో ఆయన అభిమాను లు శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మహేష్‌బాబు వీరాభిమాని ఎన్ శ్రీనివాస్ జెమిని చేతులు మీదుగా మేరి వృద్ధాశ్రమంలో భారీకేక్ కట్‌చేసి పలువురికి పంచిపెట్టారు. ఆశ్రమంలో ఉన్న సుమారు 30మంది వృద్ధులకు పండ్లు, స్వీట్లు, బిస్కెట్లు, వాటర్‌బాటిళ్ళు అందజేశారు. ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమం లో మహేష్‌బాబు అభిమానులు తడుకు చందు, పునబాక శ్రావణ్‌కుమార్, కప్పల రాజా పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం



బాలాయపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త : సిద్ధగుంటలో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ మాసం శ్రావణ నక్షత్రం పర్వదినం సందర్భంగా స్వామి, అమ్మవార్ల కళ్యాణం వైభవంగా జరిగింది. చుట్టుపక్కల గ్రామాలు, పట్టణాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని భక్తులు వీక్షించారు. మంగళ వాయిద్యాలు, కర్పూర నీరాజనాలు, ముత్యాల తలంబ్రాల నడుమ కళ్యాణం వైభవంగా కళ్యాణం జరిగింది. భక్తులకు అన్నప్రసాదం, తీర్థప్రసాదాలు ఆలయ నిర్వాహకులు పంపిణీ చేశారు. సిద్ధగుంటలో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ మాసం శ్రావణ నక్షత్రం పర్వదినం సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి విచ్చేసి స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం



గూడూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త : గూడూరులోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ మిని గురుకుల పాఠశాలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. బిర్సా ముండా చిత్రపటానికి పూలదండ వేసి ప్రధానోపాధ్యాయురాలు మేరీ ప్రియత, సిబ్బంది నివాళులు అర్పించారు. అనంతరం కకు కట్ చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మేరీ ప్రియత మాట్లాడుతూ ఆదివాసీల చరిత్ర హక్కులు మొదలగునవి వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ అంజలి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థునులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

## అనుబంధాలకు ప్రతీక రక్షాబంధన్



పుత్తూరు రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త: అనుబంధాలకు ప్రతీకగా, మమతాను రాగాలకు నెలవుగా నిర్వహించుకునే పండుగ రక్షాబంధన్ అని మాజీ మంత్రి రోజా అన్నారు. శనివారం రాఖీ పండుగను పురస్కరించుకుని తిరుపతిలోని తన సోదరుని నివాసంలో ఆమె రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. సోదరుడు కుమారస్వామిరెడ్డికి, నగరి పట్టణంలోని తన నివాసంలో సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డికి రాఖీ కట్టి ఆశీస్సులు పొందారు. రాఖీ పండుగ సందర్భంగా తన సోదరులు ఎప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతున్నానన్నారు.

## బీసీ హాస్టల్లో ఫ్రెషర్స్ డే వేడుకలు



బాలాయపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త : వెంగమాంబ పురం బీసీ హాస్టల్లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు జరిగాయి. కొత్త విద్యార్థులు పాత విద్యార్థులు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కొత్తగా చేరిన విద్యార్థులకు పాత విద్యార్థుల స్వాగతం పలికారు. వార్డెన్ శ్రీనివాసులు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## మున్సిపల్ కౌన్సిలర్ల ఎన్నిక ప్రక్రియ ప్రారంభం

సూళ్లూరుపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త : మున్సిపాలిటీ పరిధిలో 16, 19 వార్డులకు సంబంధించి ఉప ఎన్నిక నిర్వహించే ప్రక్రియకు మున్సిపల్ అధికారులు శ్రీకారంచుట్టారు. 16వ వార్డు కౌన్సిలర్ సురేష్ హత్యకు గురికావడం, 19వ వార్డు కౌన్సిలర్‌గా ఉన్న లింగారెడ్డి పరిమళ అనారోగ్యంతో మృతిచెందడం వలన ఈ వార్డుకు ఉప ఎన్నిక జరిపేందుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఈ వార్డు సభ్యులు మృతిచెంది సుమారు రెండేళ్లు కావస్తోంది. ఈ నేపథ్యంలో ఉప ఎన్నిక జరపాలని ఎన్నికల కమిషన్ మున్సిపల్ యంత్రాంగాన్ని ఆదేశించినట్లు తెలిసింది. ఇక కొద్దిరోజుల్లోనే మున్సిపల్ పాలక మండలి గడువు ముగుస్తుండటంతో ప్రస్తుతం జరిగే ఉప ఎన్నికకు ఎంతమేరకు పార్టీలు తమ అభ్యర్థులు బరిలో దింపి గెలిచేందుకు ప్రయత్నిస్తాయో వేచిచూడాలి. ఇందుకు సంబంధించి ఈ నెల 20వ తేదీన రెండు వార్డులకు సంబంధించి ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు కమిషనర్ కె.చిన్నయ్య తెలిపారు.

## ప్రజలలో మూఢనమ్మకాలు పోగొట్టాలి : విరపు



గూడూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త : గూడూరు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు మాజీ ప్రోటీం స్పీకర్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యంచే గర్భిణీ స్త్రీలకు వెజిటేబుల్ రైస్, గుడ్డు, అరటిపండు, వాటర్ బాటిల్ పంపిణీ చేసారు. విఠపు బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ప్రజలలో మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పని చేస్తూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ప్రధానంగా పనిచేసే సంస్థ అని అయితే గూడూరు జెవివి వారు వాటితో పాటుగా సేవా కార్యక్రమాలు చేస్తూ 12 సంవత్సరముల నుండి ఆసుపత్రులలో నిరంతరాయంగా గర్భిణీ స్త్రీలకు భోజనాలు పంపిణీ, వికలాంగులకు కూరగాయలు గుడ్లు పంపిణీ చేయడం చాలా మంచి విషయమని ఇలాగే వారు మంచి కార్యక్రమాలు చేస్తూ సమాజంలో కూడా మొక్కలు పంపిణీ, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని తద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జే.వి.వి. జిల్లా, అధ్యక్ష కార్యదర్శులు చెంగయ్య, రెడ్డప్ప, వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, చెంచునారాయణ, పురుషోత్తమ రావు, రామమోహన్, సుమన్ రెడ్డి, రాదయ్య, శ్రీనివాసాచారి, అరుణ్ కుమార్, జగదీష్, రజనీ కాంత్, సుబ్బారావు, అశోక్, సాయి, బాబు, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి



బాలాయపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త: వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గణేష్ విగ్రహాలను ప్రతిష్టించడం మండపాలు ఏర్పాటు చేయదలచిన వారు ముందుగా పోలీసు వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై కామినేని గోపి తెలిపారు. మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలు శాంతియుత వాతావరణంలో దైవ కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని అదే విధంగా కమిటీ సభ్యులు గణేష్ ఉత్సవాల సందర్భంగా అనుసరించవలసిన మార్గదర్శకాలు జాగ్రత్తలు తప్పకుండా పాటించాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలిగించకూడదు లేదా ట్రాఫిక్‌ను అంతరాయం కలిగించరాదని తెలిపారు.

## గరుడవాహనంపై ద్రౌపతీదేవి సాక్షాత్కారం



నారాయణవనం, ఆగస్టు 9 ప్రభాతవార్త :నారాయణ వనంలో వెలసిన ద్రౌపతీదేవి సమేత ధర్మరాజులస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొమ్మిదవరోజు శనివారం రాత్రి అమ్మవారు, ధర్మరాజులస్వామి వారు గరుడవాహనాన్ని అధిరోహించి గ్రామ పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఉత్సవాన్ని నారాయణ వనం వర్తక వాణిజ్య సంఘం ఆద్వర్యంలో నిర్వహించారు. అంతకు ముందు ఉదయం ఆలయంలో అలుగు ఉత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం పుత్తూరు మండలం గంగమాంబ పురంలో ఊరేగారు. భక్తులు హారతులు ఇచ్చి మొక్కుతీర్చుకున్నారు.

**నేడు అగ్నిగుండం ప్రవేశం :**

నారాయణవనంలో వెలసిన ద్రౌపతిదేవి సమేత ధర్మరాజులస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 6గంటలకు అగ్నిగుండ ప్రవేశం జరుగుతుందన్నారు.

## కావళ్ల కళ కళ



శ్రీకాళహస్తిరూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి నియోజవర్గంలోని ఏర్పేడు మండలం బాలకృష్ణాపురంలో శనివారం గ్రామప్రజలు సామూహిక కావళ్ల పండగను నిర్వహించారు. తమిళనాడు లోని తిరుత్తణిలో ఈ నెల 15 నుంచి ఆడి కృత్తిక మహోత్సవాలు ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపధ్యం లో ఆడికృత్తిక మహోత్సవాలకు ఈ ప్రాంతం నుంచి భారీ సంఖ్యలో తరలి వెళుతున్నారు. ఈ నేపధ్యంలో ప్రతి సంవత్సరం సామూహికంగా వెళ్ళటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సుమారు వంద మంది కావళ్ళతో బయలుదేరారు. ఇదో ఉత్సవంగా మారింది.

# యూఎస్ నేషనల్స్ పోటీలకు ఎంపికైన భారతీయ క్రీడాకారుడు




గూడూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త : అమెరికాలోని అట్లాంటా నగరంలో నిర్వహించిన జార్జియా స్టేట్ గేమ్స్ 2025 బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో చెయ్యనూరు సాయి కుమార్ అద్భుతంగా రాణించి రెండు విభాగాల్లో పతకాలు గెలుచుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలో అనేక మంది ప్రతిభావంతులైన క్రీడాకారు లను తీర్చిదిద్దిన కోచ్‌గా పేరుగాంచిన ఆయన, ఆటగాడిగా కూడా తన ప్రతిభను మరోసారి నిరూపించారు. ఈ పోటీల్లో మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో భారతదేశానికి చెందిన చెయ్యనూరు సాయికుమార్, అమెరికా పౌరురాలు అనన్య కోలిపాకాతో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో స్వర్ణ పతకం సాధించారు. మెన్స్ డబుల్స్ విభాగంలో చెయ్యనూరు సాయి కుమార్, లిథువేనియాకు చెందిన క్లౌడీజస్ కసిన్స్కస్‌తో కలిసి హోరాహోరీగా పోరాడి కాంస్య పతకం దక్కించుకున్నారు. సాధారణంగా అంతర్జాతీయ కోచ్‌లు ఆటనుంచి కొంత దూరంగా ఉంటారు. కానీ సాయికుమార్ మాత్రం శిక్షణ ఇస్తూనే స్వయంగా కోర్టులోకి దిగడం, రెండు విభాగాల్లో మెడల్స్ సాధించడంతో క్రీడాలోకం అభినందనల జల్లులు కురిపిస్తున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు నుంచి వచ్చిన సాయి కుమార్, చిన్న వయసులోనే షటిల్‌పై ఆసక్తి పెంచుకుని స్థానిక సీనియర్లను చూసి ప్రేరణ పొందారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ అనేక జాతీయ స్థాయి టోర్నమెంట్లలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెయ్యనూరు సాయికుమార్ మాట్లాడుతూ యూఎస్‌లో ఈ రెండు పతకాలు నాకు ఎంతో ప్రత్యేకం. ఇవి నా ఆటగాడిగా ఉన్న ప్రస్థానానికి గుర్తింపు. కోచ్‌గా మాత్రమే కాకుండా, ఆటగాడిగా కూడా కొనసాగుతుండటం వల్ల నా శిష్యులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఆట, శిక్షణ, క్రమశిక్షణలో అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్న సాయికుమార్‌కు క్రీడాభిమానులు, శిక్షణార్థులు, శిష్యులు అభినందనల వర్షం కురిపిస్తున్నారు. భారత పౌరునిగా ఖండాంత రాల్లోనూ దేశానికి గౌరవం తీసుకువస్తున్న ఆయన, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించాలని కోరుకుంటున్నారు.

## టిటిడి ఆలయాల్లో శ్రావణ ఉపకర్మ

### శ్రీకృష్ణస్వామికి విశేష స్నపనతిరుమంజనం





తిరుమల, ఆగస్ట్9ప్రభాతవార్తప్రతినిధి: శ్రావణపౌర్ణమి సందర్భంగా శ్రావణ ఉపకర్మ నూతన యజ్ఞోపవీతధారణ శనివారం ఉదయం వైభవంగా జరిగింది. తిరుమల ఆలయంలో ఉదయం 6గంటలకు శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తిని భూవరాహస్వామివారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చి అభిషేకం చేశారు. తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయం నుండి శ్రీకృష్ణస్వామిని కపిలతీర్థం ఆళ్వార్‌తీర్థంకు తీసుకెళ్ళి అక్కడ విశేష అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## చట్టాలపై గిరిజనులకు అవగాహన : కలెక్టర్



చిత్తూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త: గిరిజనులు వివిధ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లోని డిఆర్‌డిఏ సమావేశభవనంలో శనివారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలకు మేయర్ అముద, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ నరేంద్రపాడెల్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ సుమిత్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనులు తమ పిల్లలను తప్పక చదివించాలన్నారు. అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ప్రతి ఏడాది ఆగస్టు 9న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడుతుందన్నారు. ఆదివాసి సమాజంలో నేటికి పలు సమస్యలు పట్టిపీడిస్తున్నాయని, మారుమూల గిరిజన తండాలకు విద్యుత్తు, రహదారి సౌకర్యాలు సరిగా వుండటం లేదన్నారు. నిరక్షరాస్యతకు తోడు డిజిటల్ ఉపకరణాలు, ఇంటర్నెట్ సదుపాయాలు తదితరాలు లేక వాటిని ఎలా ఉపయోగించాలో తెలియని గిరిజనులు వున్నారన్నారు. ఆదివాసి యువత తమ సంప్రదాయ సాంస్కృతిక మూలాలకు క్రమంగా దూరమవుతున్నారన్నారు. జిల్లాలో 60 వేల గిరిజన జనాభా వుందని, సుమారు 600 నివాస ప్రాంతాల్లో మౌళిక వసతులను గుర్తించడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మౌళిక వసతుల కల్పనలో భాగంగా సుమారు 75 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. గిరిజనులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరు అభివృద్ధి పథంలోకి నడవాలన్నారు. ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్ మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటీషు వారిపై జరిపిన పోరాటంలో గిరిజనుల పాత్ర ముఖ్యమైనదన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారిత అధికారి మూర్తి, గిరిజన సంఘాల నాయకులు చిరంజీవి, కృష్ణనాయక్, సుబ్బరాజు, ఆరుముగం, రాజశేఖర్, గిరిధర్, మునీంద్ర నాయక్, కృష్ణనాయక్, జివి రమణ, ఆదినారాయణ, డివిఎంసి సభ్యులు రాజ్‌కుమార్, దేవరాజులు, బాబు, మునస్వామి, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారులు, సిబ్బంది, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, గిరిజన సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రసన్న వెంకటేశ్వరునికి కల్యాణోత్సవం



వడమాలపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త: అప్పలాయ గుంటలో అభయహస్తంతో వెలసిన ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రసన్న వెంకటేశ్వరునికి కల్యాణం వైభవంగా నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రమైన శ్రవణం రోజున ప్రతి నెల కల్యాణోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. శనివారం ఉదయం పద్మావతి, ఆండాళ్ సమేత ప్రసన్న వెంకటేశ్వరుని పట్టు పీతాంబరాలతో నూతన వధూవరు లుగా కల్యాణ పీటాన్ని అధిరోహింపచేశారు. ఆలయ అర్చకుల వేదమంత్రాలు, భక్తుల గోవిందనామ స్మరణల నడుమ శాస్త్రోక్తంగా ప్రసన్న వెంకటేశ్వరుడిచే ఉభయ నాంచారులకు మాంగళ్య ధారణ చేయించారు. నూతన వధూవరులచే తలంబ్రాలు పోయించారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్రం, రవిక, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారి వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో శాస్త్రసోక్తంగా సత్యనారాయణవ్రతం



కాణిపాకం, ఆగస్టు 9 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి వారి ఆలయంలో శనివారం సత్యనారాయణవ్రతంను శాస్త్రోక్తంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రధాన ఆలయం అనుబంధ ఆలయమైన శ్రీశ్రీదేవి భూదేవి సయిత వరదరాజస్వామి ఆలయంలో శ్రావణిపౌర్ణమి సందర్భంగా ఈవ్రతాన్ని నిర్వహించారు. ఆలయ మండపంలో ఈవ్రతాన్ని అర్చకులు వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఆలయంలో ఉదయం అర్చకులు స్వామి, అమ్మవార్ల మూలవిరాట్‌లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయ మండపంలో వుంచి సత్యనారాయణవ్రతంను నిర్వహించారు. ఈసందర్భంగా సత్యనారాయణస్వామి వ్రత మహత్యాన్ని అర్చకులు భక్తులకు వివరించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.

**ఘనంగా పున్నమి గరుడసేవ**

శ్రీశ్రీదేవి భూదేవి సయిత వరదరాజస్వామి ఆలయంలో శ్రావణి పౌర్ణమి సందర్భంగా శనివారం రాత్రి పున్నమి గరుడసేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో సత్యనారాయణ వ్రతంను నిర్వహించగా రాత్రి గరుడసేవను నిర్వహించారు. ఆసందర ్భంగా అలంకరించిన స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను గరుడవాహనంపై వుంచి మంగళవాయిద్యాల నడుమ ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## చక్రస్నానం, పూర్ణాహుతి



శ్రీకాళహస్తి రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్నవెంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న 'పవిత్రోత్సవాలు' శనివారం రాత్రి పూర్ణాహుతితో ముగిసాయి. ఉదయం నుంచి ఆలయం వద్ద భక్తులు కదలి వచ్చారు. ఉదయం ఆలయం వద్ద స్వామి అమ్మవార్లను పవిత్రంగా అలంకరించి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చలములో చక్రస్నానం ఏర్పాటు చేసారు. ఇక్కడ స్వామి అమ్మవార్లను250 రకాల పుష్పాలతో అలంకరించారు. ఈ శోభను చూడటానికి వేయి కన్నులు చాలవన్నట్లు ముస్తాబు చేసారు. గతం కన్నా మిన్నగా ముస్తాబు చేసారు. మధ్యాహ్నం భక్తులకు ప్రత్యేకంగా భోజనాలు ఏర్పాటు చేసారు. రాత్రి పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగిసాయి. ఈ కార్యక్రమాల్లో సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్, సుధీర్, మహేష్, అర్చకులు రమణస్వామి, కృష్ణస్వామి, బాబుస్వామి, గోపి స్వామి, గ్రామానికి చెందిన కందాటి శేఖర్‌లు పాల్గొన్నారు.

### అక్కాతమ్ముళ్లు, అన్న చెల్లెల్లు మధ్య
## అనుబంధాన్ని చూపే వేడుక రాఖీపౌర్ణమి : డాలర్



తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 9 ప్రభాతవార్త : అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల మధ్య ఉన్న అనుబంధానికి, ఆప్యాయతకు, ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి అని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి అన్నారు.. రాఖీ పౌర్ణమి వేడుకలు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి ఇంట్లో ఘనంగా జరిగాయి. దివాకర్ రెడ్డికి వారి అక్క, చెల్లెలు శోభారాణి, తెజోవతిలు రాఖి కట్టి, స్వీట్స్ తినిపించి ఆశీర్వాదించారు. దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని సోదరీమణులకు మీ సోదరుడిగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నా నన్నారు. ప్రతి ఇంట్లో అన్న లేక తమ్ముడు తమ తోడ పుట్టిన అక్క చెల్లెళ్లకు తాను అండగా ఉన్నాను అనే భరోసా, ధైర్యం ఇవ్వాలని సూచించారు. రాఖీ అంటే కేవలం ఓ దారం కాదు. అది అక్క తమ్ముడు, అన్నా చెల్లె అనుబంధాలకు ఓ భావోద్వేగాల సంకేతమన్నారు.

## హంస వాహనంపై స్వామి అమ్మవార్లు



శ్రీకాళహస్తిరూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త : ఏర్పేడు మండలం పాపానాయుడు పేటలో జరుగుతున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో 155 వార్షికోత్సవాలకు సంబంధించి శనివారం ఆలయంలో కన్నుల పండువగా హంసవాహనంపై స్వామి అమ్మవార్లు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టాలు మొదలయ్యాయి. ఆదివారం అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉదయం హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చి అమ్మవారి ఆలయంలో సాయంత్రం అలుగు కార్యక్రమాలను నిర్వహించారు. అలుగుపై కత్తి నిలుపు కార్యక్రమాలకు సంబంధించి సమీపంలోని స్వర్ణముఖి నది నుంచి పవిత్ర జలాలను తీసుకొచ్చి అమ్మవారికి అభిషేకించారు. భక్తి శ్రద్ధలతో అలుగుపై కత్తిని నిలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటి సభ్యులు బాలకృష్ణమ్మ నాయుడు, కృష్ణప్ప మొదలి, రవికుమార్, దొరకృష్ణా, అర్జున్‌బాబు, మాధవయ్య, వేలు మల్లై, త్యాగరాజు, కటికం ప్రకాష్ తదితరులు హాజరయ్యారు.

## గరుడ వాహనంపై కల్యాణ వెంకన్న



చంద్రగిరి, ఆగస్టు 9 ప్రభాతవార్త: శ్రీ మహా విష్ణువు నిత్య వాహనమైన గరుడ వాహనంపై గురువారం కల్యాణ వెంకన్న ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో పౌర్ణమితో పాటు స్వామివారి జన్మనక్షత్రం ఒకేరోజున రావడంతో గరుడవాహన సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామివారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి తోమాల అర్చనాధి నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. రాత్రి 7 గంటలకు స్వామివారి ఉత్సవమూర్తిని మండపానికి తీసుకువచ్చి వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి గరుడవాహనంపై అధిష్టింపజేశారు. వర్షం కారణంగా ఘటాటోపం నీడలో భక్తుల గోవింద నామస్మరణల నడుమ దేవదేవుడు ఆలయ తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను ఆశీర్వదించారు. ఈ వాహనసేవలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ ఎం.గోపినాద్, అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాణిపాకం ఆలయానికి రూ.3 లక్షలు విరాళం

కాణిపాకం, డిసెంబర్ 9 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం అమలు జరుగుతున్న వివిధ అభివృద్ధి పథకాలకు ఓ భక్తుడు శనివారం 3 లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. తణకుకు చెందిన శ్రీలలితాంబికా ఫార్మా టెక్నో సర్వీసెస్ అధినేత రవిచంద్ర బాలబాలజీ అనే భక్తుడు శాశ్వత నిత్యఅన్నదాన పథకానికి రూ.1,00,016, ఆలయ అభివృద్ధికి రూ.1,00,016, గోసంరక్షణ ట్రస్ట్ పథకానికి రూ.1,00,016లను విరాళంగా అందజేశారు.